సమావేశము - IV
వాల్యూము - II
నెం. 4

వెల : రూ. 18-00
21 మార్చి, 2016
సోమవారము,
(శక సం. 1937,
చైత్రం - 1)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సంతాప ప్రతిపాదనలు :<br>అ) ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ. వి.రామారావు, శ్రీ సామినేని హిమవంతరావు గార్ల మృతికి సంబంధించి. | ... | 19 |
| III. | లఘు చర్చ:<br>రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితుల గురించి. | ... | 20 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డిప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – తొమ్మిదవ రోజు)

## సోమవారం, మార్చి 21, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ః సభ్యులందరికీ సూచన, ఈరోజు బిజినెస్ ఎక్కువ ఉన్నందున ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడేందుకు కేవలం సిగ్నెటరీస్‌కి మాత్రమే అనుమతించబడుతుంది. ఆ తరువాత ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు సంబంధించిన వసతి సౌకర్యాల మీద సమావేశం ఉంది. అందువల్ల సభ్యులందరు సహకరించాల్సిందిగా రెక్వెస్ట్ చేస్తున్నాను.

### I. ప్రశ్నోత్తరాలు

గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు

ప్రశ్న నెం.1219(51)

శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం స్థలాన్ని గుర్తించిందా;

ఆ) రాబోయే విద్యా సంవత్సరం నుండి సదరు విశ్వ విద్యాలయ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రతిపాదించడమయిందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ అజ్మీర చందూలాల్):–అ) వివిధ స్థలాలను గుర్తించడమయింది. వివరాలను రూపొందించడమవుతున్నది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఏమీ లేవు.

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్)ః అధ్యక్షా, మన రాష్ట్రానికి రావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయం చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే గౌరవ ముఖ్యమంత్రి గారు వరంగల్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అనుమతివ్వడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గిరిజన శాఖా మాత్యులైన శ్రీ అజ్మీర చందూలాల్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కరీంనగర్‌లో శాతవాహన విశ్వవిద్యాలయం, నిజామాబాద్‌లో తెలంగాణ విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్‌లో పాలమూరు విశ్వవిద్యాలయం, నల్గొండలో మహాత్మాగాంధీ మరియు వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో చాలామంది గిరిజనులు ఉన్నారు. అక్కడ గిరిజన విశ్వవిద్యాలయం వస్తుందని ఆశించాము. కానీ, ఆదిలాబాద్, ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల్లో గిరిజనులు ఎక్కువగా ఉంటారని మూడింటికి కలిపి వరంగల్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఇవ్వడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో ఖనిజ సంపద ఎక్కువగా ఉంది. కాబట్టి ఆదిలాబాద్ జిల్లాకి కోసం మైనింగ్ విశ్వవిద్యాలయం ప్రతిపాదిస్తే బాగుంటుందని కోరుతున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి గానీ, ఉస్మానియా విశ్వవిద్యాలయాలని గానీ, కాకతీయ విశ్వవిద్యాలయానికి గానీ వీటిలో ఏదో ఒక విశ్వవిద్యాలయానికి ఒక గిరిజన వైస్ ఛాన్స్‌లర్‌ని నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అజ్మీర చందూలాల్: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014 సెక్షన్ 93 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవలసి ఉంది. అయితే, గిరిజన విశ్వవిద్యాలయాన్ని వరంగల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయదలచుకున్నాం. గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం దాదాపు ఐదు నుండి ఆరు వందల ఎకరాల విస్తీర్ణం కలిగిన రెండు, మూడు స్థలాలను సూచించాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కోరడం జరిగింది.

ప్రతిపాదిత గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో స్థలాలను గుర్తించడం జరిగింది. హసన్‌పర్తి మండలంలో 73ఎకరాల 34గుంటలు, అర్వెపల్లి గ్రామంలో సర్వే నెం.255 క్రింద 14 ఎకరాల 15 గుంటలు. సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నెం.811 క్రింద 59ఎకరాల 19గుంటలు గుర్తించడం జరిగింది. ములుగు మండలంలోని మదనపల్లి గ్రామంలో సర్వే నెం.837లో గల 327ఎకరాల 7 గుంటలను గుర్తించడం జరిగింది. అలాగే ములుగు మండల కేంద్రంలోని సర్వే నెం. 837/ఎ1 క్రింద 90ఎకరాల 20గుంటలను గుర్తించడం జరిగింది.

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు సర్వే నెంబర్లతో సహా అన్ని వివరాలు బాగానే చెప్పారు. కానీ, గిరిజనుల్లో చాలామంది వైస్ ఛాన్సలర్ పోస్టులకి అర్హత కలిగిన వారున్నారు. గత 25, 30 సంవత్సరాల నుండి ఒక గిరిజనుడికి కూడా వైస్ ఛాన్సలర్‌గా అవకాశం ఇవ్వలేదు. కాబట్టి నేను ఇంతకుముందు చెప్పినట్లుగా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి గానీ, ఉస్మానియా విశ్వవిద్యాలయాలనికిగానీ, కాకతీయ విశ్వవిద్యాలయానికిగానీ వీటిలో ఏదో ఒక విశ్వవిద్యాలయానికి ఒక గిరిజన వైస్ ఛాన్సలర్‌ని నియమించే విషయం తెలియజేయాలని మీద్వారా మంత్రివర్యులని కోరుతున్నాను.

అలాగే ఆదిలాబాద్ జిల్లాలో గానీ, ఖమ్మం జిల్లాలో గానీ ఒక మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయం గురించి కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ అజ్మీర చందూలాల్ : అధ్యక్షా, మైనింగ్ విశ్వవిద్యాలయం మరియు గిరిజనులకి వైస్ ఛాన్సలర్ నియామకం విషయం గౌరవ ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది.

### నూతన మార్కెట్ యార్డుల ఏర్పాటు

ప్రశ్న నెం.1316(52)

సర్వశ్రీ ఆర్. భూపతి రెడ్డి, డి.రాజేశ్వరరావు, సబావత్‌రాములు నాయక్, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు.:– గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల సంఖ్య ఎంత;

ఆ) నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) రాష్ట్రంలోని మార్కెట్ కమిటీలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిల కోసం రిజర్వేషన్లను సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి;

ఉ) మార్కెట్ కమిటీల కోసం పాలక మండళ్లను ఎప్పటిలోగా నామినేట్ చేస్తారు?

(గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ టి. హరీష్ రావు):– అ) తెలంగాణా రాష్ట్రంలో 179 ప్రధాన మార్కెట్ యార్డులు, 96 ఉప మార్కెట్ యార్డులు ఉన్నాయి.

ఆ) అవునండీ.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, సాధ్యాసాధ్యతలను పరిగణనలోనికి తీసుకొని రైతుల సౌకర్యార్థం ప్రస్తుతమున్న వ్యవసాయ మార్కెట్ కమిటీలను విభజిస్తూ 30 నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయాలని పరిగణించడమయింది. 30 నూతన మార్కెట్ కమిటీలలో, 24మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడమయింది. మిగిలిన 6 కమిటీల పని పురోగతిలో ఉంది. సాధ్యాసాధ్యతల

మేరకు రాష్ట్రంలో మరికొన్ని నూతన మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

ఇ) అవునండీ. వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవికి రిజర్వేషన్ నియమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ) వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ను నామినేట్ చేయడానికి ఈ క్రింది విధంగా రిజర్వేషన్ నియమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

6 శాతం ఎస్.టి.లకు

15 శాతం ఎస్.సి లకు

29శాతం బిసిలకు

ఉ) త్వరలోనే వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్, ఇతర సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసన సభ నియోజక వర్గం) అధ్యక్షా, గతంలో ఎప్పుడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా మార్కెట్ కమిటీల్లో ఎస్సీ/ఎస్టీలకు, బిసిలకు రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం. నిజంగా ఈ కార్యక్రమం చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు మార్కెటింగ్ శాఖా మాత్యులైన శ్రీ టి. హరీష్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

80శాతం మంది ఉన్నటువంటి అట్టడుగు వర్గాలకి రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారిమీద ప్రభుత్వం యొక్క concern ఎలా ఉందనేది అర్థం అవుతుంది. ఈ రిజర్వేషన్ కల్పించినటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు శ్రీ టి. హరీష్ రావు గారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. అందుకు వారికి శుభాభివందనాలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ఎన్ని గోడౌన్లు నిర్మిస్తున్నారు? అవి ఏదశలో ఉన్నాయనేది తెలియజేయాలి. అలాగే మార్కెట్ యార్డులలో ఆన్‌లైన్ వంటి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది. కొత్తగా నిర్మిస్తున్నటువంటి మార్కెట్ యార్డులను ఏ, ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారనే వివరాలు కూడా తెలియజేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మార్కెట్ కమిటీల్లో ఎస్సీ/ఎస్టీలకు, బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. చాలా సంతోషం. కానీ, మైనారిటీలను మరిచిపోయారనే దానికి కొద్దిగా బాధగా ఉంది. ఎందుకంటే, co-option member ఒకటి ఇస్తున్నారు. కానీ co-option members ని ఏమైనా పెంచుతున్నారా? లేదంటే నాలుగు శాతం ఏమైనా ఇస్తున్నారా? అలా కాదంటే, 12శాతం ఏమైనా ఇస్తరా అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కాబట్టి, దయచేసి మైనారిటీలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ః అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మార్కెట్ కమిటీల్లో ఎస్సీ/ఎస్టీలకు, బిసిలకు రిజర్వేషన్ కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు శ్రీ టి. హరీష్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత 60 సంవత్సరాలుగా ఎస్సీ/ఎస్టీలు, బిసిలు మార్కెట్‌కు ధాన్యం తీసుకువెళ్లడమే తప్ప, రిజర్వేషన్ ద్వారా పదవులు ఎప్పుడూ పొందలేదు. కానీ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత బంగారు తెలంగాణ కావాలని, ఎస్సీ/ఎస్టీలు, బిసిలకు కూడా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఎస్సీ/ఎస్టీలు, బిసిల కళ్లల్లో ఆనందం కనిపిస్తున్నది. అలాగే నా నియోజకవర్గమైన నారాయణఖేడ్‌లో ఒక మార్కెట్ యార్డుని మరియు శంకరంపేట్‌లో సబ్ మార్కెట్ యార్డు ఇచ్చినందుకు గౌరవ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు - ఖమ్మం): అధ్యక్షా, మార్కెట్ కమిటీలో రిజర్వేషన్ అనేది మన రాష్ట్రంలో మొదటిసారిగా దళితులకి గానీ, గిరిజనులకి గానీ, బలహీన వర్గాలకు అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రవ్యాప్తంగా యూనిట్ తీసకుంటే బాగుండేదని నా అభిప్రాయం. ఎందుకంటే, ఖమ్మం జిల్లాలోని 10 నియోజక వర్గాలకు గాను 5 నియోజకవర్గాలు ఎస్టీ నియోజకవర్గాలే. ఎస్సీలకు రెండు, మూడు జనరల్ నియోజక వర్గాలు ఉన్నాయి. ఐదు ఎస్టీ నియోజకవర్గాల్లో కొంతవరకు నష్టం జరుగుతుందన్న మాట వాస్తవం. అలాగే ప్రతి నియోజకవర్గానికి ఒక మార్కెట్ కమిటీ ఉంది, ఖమ్మంలో పెద్ద మార్కెట్ కమిటీ ఉంది. పాలేరు నియోజకవర్గంలో మాత్రం మార్కెట్ కమిటీ లేదు.

అందుకని, ఖమ్మం క్రింద ఉన్నటువంటి పెద్ద మార్కెట్ కమిటీని రెండుగా చేసి, అందులో ఒకదానిని పాలేరు నియోజకవర్గ మార్కెట్ కమిటీగా చేస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు (స్థానిక సంస్థలు --- కరీంనగర్): అధ్యక్షా, వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవీ కాలం ముగిసిపోయి చాలా రోజులు అవుతోంది. పాలక మండళ్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని గౌరవ మంత్రివర్యులు ఈరోజు చెప్పడం జరిగింది. త్వరలోనే అంటే, ఏ తేదిలోపల పాలక మండళ్లను వేయగలరనేది తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భారత దేశంలో ఎక్కువగా బడుగు, బలహీన వర్గాలున్నటువంటి రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం. అంటే, నూటికి 85శాతం మంది ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలున్నటువంటి రాష్ట్రం. ఈ 85శాతం ఉన్నటువంటి వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే భావనతో గౌరవ ముఖ్యమంత్రి గారు వీరికి రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. సమాజ పరిణామ క్రమం లోపల సొంత ఆస్తులు ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు అధికారానికి, హక్కులకు దూరంగా ఉంచబడుతున్నటువంటి వర్గం ఈ ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనారిటీలు. దీనిని దృష్టిలో పెట్టుకొనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారు వారికి పాలక పక్షంలో అధికారాన్ని కల్పించాలి, అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయాలి, వారికి కూడా హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ/ఎస్టీ, బిసిలకు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్ కల్పించారు. ప్రభుత్వానికి ఈ వర్గాలపట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధిని అభినందిస్తున్నాను. అదేవిధంగా మైనారిటీలకు కూడా కొంత రిజర్వేషన్ కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు - ఆదిలాబాద్): అధ్యక్షా, మార్కెట్ కమిటీ పాలక మండళ్లలో రిజర్వేషన్లు కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ మంత్రివర్యులు శ్రీ టి.హరీష్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మార్కెట్ కమిటీ సర్వీసు ఏరియాలో కొంత అస్తవ్యస్తంగా ఉంది. నార్నూర్ మండలం ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీలో భాగస్వామ్యం ఉంది, ఇంద్రవెల్లి వచ్చి ఖానాపూర్ నియోజకవర్గం. నార్నూర్ మండలం ఆసిఫాబాద్ నియోజక వర్గం. ఉట్నూరు సర్వీస్ ఏరియా వచ్చి జైనూర్ మార్కెట్ కమిటీలో ఉంది. జైనూర్ మండలం ఆసిఫాబాద్ నియోజకవర్గం క్రిందకు వస్తుంది. ఉట్నూరు మండలం ఖానాపూర్ నియోజకవర్గం క్రిందకు వస్తుంది.

అదేవిధంగా వేమనపల్లి మండలం సర్వీస్ ఏరియా చెన్నూరు మార్కెట్ కమిటీ క్రింద ఉంటుంది. వేమనపల్లి మండలం బెల్లంపల్లి నియోజకవర్గం క్రింద ఉంటుంది. మందమర్రి మండలం సర్వీస్ ఏరియా మంచిర్యాల్ మార్కెట్ కమిటీలో ఉంది. ఇవన్నీ కలిపి ఏ నియోజకవర్గానివి, ఆ నియోజకవర్గం క్రింద వేస్తే పాలక మండళ్లలో ఎమ్మెల్యేలకు ఇబ్బంది ఉండకుండా చాలా సవ్యంగా జరుగుతుంది. దయచేసి ఈ విషయాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ (శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, మార్కెట్ కమిటీ పాలక మండళ్లలో రిజర్వేషన్ తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 6 శాతం ఎస్.టి.లకు, 15 శాతం ఎస్.సి లకు, 29శాతం బిసిలకు, మేజర్ కమ్యూనిటీ అయినటువంటి మైనారిటీలకు ప్రభుత్వమే 12శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించింది. కాబట్టి, గౌరవ సభ్యులు శ్రీ ఫారూక్ హుస్సేన్ గారు మరియు శ్రీ నారదాసు లక్ష్మణరావు గారు చెప్పినట్లు మైనారిటీలకు

కూడా ఇప్పుడు ఉన్నటువంటి నాలుగు శాతం రిజర్వేషన్ గానీ, ప్రభుత్వం ప్రకటిస్తామని అన్నటువంటి 12శాతం రిజర్వేషన్ గానీ మార్కెట్ కమిటీల్లో మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతే కాకుండా, పంచాయతీరాజ్, మున్సిపాలిటీలలో రొటేషన్ పద్ధతి ఉన్నట్లుగా మార్కెట్ కమిటీల్లో కూడా బిసిలకు రొటేషన్ పద్ధతి ఏమైనా పెడుతున్నారా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే డైరెక్టర్లలో కూడా rule of reservation మాదిరిగా ఒకసారి మహిళకు, ఒకసారి ఎస్సీలకు, ఒకసారి మైనారిటీలకు అనేవిధంగా రిజర్వేషన్ పద్ధతి గతంలో ఉండేది. అటువంటి పద్ధతి ఇప్పుడేమైనా ఉందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, దేశంలోనే మొట్టమొదటిసారిగా మార్కెట్ కమిటి ఛైర్మన్‌లలో ఎస్సీ/ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ కల్పించడానికి అవకాశం కల్పించే పాలసీ తీసుకువచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారిని గౌరవ సభ్యులు అభినందించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో గోడౌన్లు ఎన్ని నిర్మిస్తున్నారని అడిగారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మొత్తం తెలంగాణలోని పది జిల్లాల్లో 4.16లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 176 గోడౌన్లు ఉన్నాయి. గోడౌన్ల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల ఎరువులు, విత్తనాల కొరత రావడం, పంట చేతికి వచ్చినప్పుడు కొనుగోలు చేసేటువంటి సంస్థలు గోడౌన్లు లేక కొనుగోలు క్రయ, విక్రయాలు నిలిపివేసిన సందర్భాలను మనం గతంలో చూడడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒక రైతు గనుక రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని రైతులకు లాభం చేయాలంటే వ్యవసాయం ఒక్కటే కాకుండా, వ్యవసాయంతోపాటు మార్కెటింగ్ శాఖ, సాగునీటి శాఖ, సహకార శాఖ మరియు మిగతా శాఖలన్నింటినీ కూడా బలోపేతం చేయడం ద్వారా రైతు చుట్టూ ఉండేటువంటి అన్ని సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళికతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు.

దాంట్లో భాగంగానే ఈ రాష్ట్రంలో గోడౌన్ల సంఖ్యను పెంచాలని, ఆ గౌడౌన్లు కూడా ఎక్కడో జిల్లా కేంద్రాలల్లో కాకుండా ప్రతి మండల కేంద్రంలో కూడా ఉండాలనే ఆకాంక్షతో 16.50లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో, 330 గోడౌన్లను నిర్మాణం చేసుకుంటున్నాము.

**10.20 ఉ.** అంటే దీనితో తెలంగాణలో గోడౌన్‌ల సామర్థ్యం దాదాపు 21 లక్షల మెట్రిక్ టన్నులు దాటిపోతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి మండల కేంద్రంలోనూ ఒక సైంటిఫిక్ గోడౌన్ తీసుకువస్తున్నాము. ఏదో ఒక పది మండలాల్లో ఎక్కడైతే స్థలం దొరకలేదో లేదా పీసా చట్టం ఉన్నచోట తప్ప, మిగతా చోట్ల దాదాపుగా 95 శాతం ప్రతి మండల కేంద్రంలో కూడా గోడౌన్ నిర్మాణం చేయడం జరుగుతున్నది. ఇందుకొరకు ప్రభుత్వం రూ.1024కోట్లు ఖర్చుచేస్తున్నది. ఈ జూలైనాటికల్లా దాదాపు సగానికి పైగా గోడౌన్లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ సంవత్సరాంతానికి మొత్తం గోడౌన్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాము.

రెండవది – గౌరవ సభ్యులు బోడకుంటి వెంకటేశ్వర్లు గారు కొత్త మార్కెట్ యార్డులను ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారని అడిగారు. ముఖ్యమంత్రిగారు మార్కెటింగ్ వ్యవస్థను ఇంకా అభివృద్ధి చేయాలని సంకల్పిస్తున్నారు. రైతులందరూ ఒక చోటికి రావడం వల్ల అక్కడ ఓవర్‌లోడ్ కావడము, స్టాక్ ఎక్కువ కావడం వల్ల కొనకపోవడం, రెండు రోజులు హాలిడే ప్రకటించడము, కొనకపోవడం వల్ల రైతులు ధర్నాలు చేయడము, రైతులు రెండు, మూడు రోజుల వరకు మార్కెట్ యార్డుల్లో పడిగాపులు కాయడము జరుగుతున్నది. డీ–సెంట్రలైజేషన్ వల్ల, కొత్త మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయడం వల్ల, రైతులకు దగ్గరగా ఉంటుంది, వారికి అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కొత్తగా 30 మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి రావడం జరిగింది.

30 మార్కెట్ యార్డుల్లో ఇప్పటికే 24 ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన 6 వివిధ దశల్లో ఉన్నాయి. అవి కూడా బహుశా ఈ నెలాఖరుకల్లా పూర్తవుతాయి. ఇప్పటివరకు ఏర్పాటుచేసిన వాటిల్లో కరీంనగర్ జిల్లాలో బెజ్జంకి, బొప్పాపూర్, ఇల్లంతకుంట, రుద్రంగి, తెగడపల్లి, కమాన్‌పూర్, జూలపల్లి, గోపాలరావు పేట, జన్నారం, శ్రీరాంపూర్, నిజామాబాద్ జిల్లాలో బిర్కూర్, కోటగిరి, సదాశివ నగర్, బిచ్‌కుంద, వేల్పూర్, మెదక్ జిల్లాలో నంగునూరు, పాపన్నపేట, కొండపాక, చిన్న కోడూరు, రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం, కుల్కచెర్ల, కోట్‌పల్లి, మహబూబ్ నగర్ జిల్లాలో పెబ్బేరు.... ఇవన్నీ కొత్తగా ఏర్పాటు చేశాము. మరొక ఆరు మార్కెట్ యార్డులు గంభీరావుపేట, వెల్కటూరు, రాయకల్, గుడిమల్కాపూర్, బషీరాబాద్ మరియు పటాన్‌చెరు.... ఇవన్నీ కూడా పదిహేను, ఇరవైరోజుల్లో అందుబాటులోకి వస్తాయి.

సభ్యులు బోడకుంటి వెంకటేశ్వర్లు గారు ఆన్‌లైన్ విధానం గురించి అడిగినారు. మార్కెట్లలో తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా, అదే విధంగా దేశంలో ఉన్న ఇతర మార్కెట్ యార్డులతో తెలంగాణలో ఉన్న మార్కెట్ యార్డులను అనుసంధానం చేయడం ద్వారా, పోటీ పెరిగితే రైతుకు ఇంకా లాభం కలుగుతుంది అనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం 44 మార్కెట్ యార్డులను ఆన్‌లైన్ మార్కెట్ యార్డులుగా మార్చి, వాటిని దేశంలో మిగతా మార్కెట్ యార్డులతో అనుసంధానం చేయబోతున్నాము. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుండి కూడా కొంత సహకారాన్ని తీసుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధులను కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే బలసాని లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ గురించి చెప్పారు. మార్కెట్ యార్డుల గురించి లాటరీ సిస్టమ్ పెట్టడం జరిగింది. ఎక్కడ, ఎవరికి వస్తుందనేది మన చేతుల్లో ఉండదు. వారు చెప్పేదానిలో కొంత పాయింట్ ఉంది. ఇంకొకటి పీసా యాక్ట్ ఉంది. దీనిప్రకారం ట్రైబల్‌ను నియమించవలసి ఉంటుంది. మన రాష్ట్రంలో దాదాపు పదకొండు మార్కెట్ కమిటీలు పీసా యాక్ట్ క్రింద కవరవుతాయి. కాబట్టి, అటువంటి చోట్ల ఖచ్చితంగా ఎస్టీలనే మార్కెట్ కమిటీ ఛైర్మన్లుగా పెట్టుకోవలసి ఉంటుంది. నాన్ పీసా ఏరియాల్లో రొటేషన్ పద్ధతుల్లో ఛైర్మన్ల ఎంపిక జరుగుతుంది.

అలాగే వారు పాలేరు నియోజకవర్గంలో ఒక మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని అడిగినారు. మీరు ప్రతిపాదన ఇవ్వండి. ఒకవేళ ఫీజిబిలిటీ ఉంటే, తప్పకుండా పాలేరు నియోజక వర్గంలో మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తామని మీ ద్వారా లక్ష్మీనారాయణ గారికి హామీ ఇస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా, కొన్ని నియోజకవర్గాల్లో అసలు మార్కెట్ యార్డులు లేవు. వారు చెప్పినదాన్ని బట్టి పాలేరు కూడా ఆ కోవలోకి రావచ్చు. ఇంతకుముందు నారాయణ్ ఖేడ్‌లో లేకపోతే, ఏర్పాటు చేయడం జరిగింది. పటాన్‌చెరులో కూడా అలాగే చేశాము. పాలేరులో కూడా లేకపోయినట్లయితే తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అలాగే గౌరవ సభ్యులు నారదాసు లక్ష్మణరావుగారు పాలకమండలిని త్వరగా నియమించాలని కోరారు. ఎప్పటిలోగా వేస్తారు, నిర్ణీతమైన తేదీ చెప్పాలని అడిగారు. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఒక మీటింగ్ పెట్టి, నిర్ణయం తీసుకోవడం జరిగింది. బహుశా అతి త్వరలోనే, ఒకనెలలోనే ఈ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల నియామకం ప్రక్రియ ప్రారంభమవుతుందని నేను మనవి చేస్తున్నాను. అలాగే సభ్యులు శ్రీ పురాణం సతీష్‌గారు మార్కెట్ కమిటీల పరిధి కొంత ఇబ్బంది కరంగా ఉంది, ఈ నియోజకవర్గంది ఆ నియోజకవర్గంలో ఉంది, ఆ నియోజకవర్గంది మరొక నియోజకవర్గంలో ఉందని చెప్పారు. వాస్తవానికి మేము నియోజకవర్గాలను పరిగణనలోకి తీసుకోలేదు.

రైతులకు ఎక్కడైతే దగ్గరగా, అనుకూలంగా ఉంటుందని ఆలోచించాము. ఆ ప్రాంతంలో ఏ పంట పండుతుంది, మార్కెట్ యార్డు ఎంత దూరంలో ఉంది, ఎక్కడ ఉంటే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో చేశాము. రైతులకు ఇబ్బందిగా మారి, దాన్ని మారిస్తే వారికి కొంత వెసులుబాటుగా ఉంటుంది అనుకున్నప్పుడు, ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉంది. మీరు ప్రతిపాదన ఇవ్వండి, తప్పకుండా దానిని పరిశీలించి మార్పులుచేర్పులు చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు.

అలాగే ఫారూక్ హుసేన్‌గారు, ఎల్‌ఓపిగారు కూడా రిజర్వేషన్ల గురించి అడిగినారు. వారు మైనారిటీల గురించి చెప్పారు. మనం మతపరంగా కాకుండా బి.సి.ల్లో భాగంగా మైనారిటీలకు రిజర్వేషన్ ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా మాకు మొన్న జరిగిన మీటింగ్‌లో కూడా మైనారిటీలకు కూడా మార్కెట్ కమిటీల్లో ప్రాధాన్యం కల్పించమని స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందుకు అనుగుణంగా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా వారు రొటేషన్ విధానం గురించి కూడా అడిగినారు. పంచాయతీ రాజ్ చట్టంలో ఏ విధంగానైతే అమలులో ఉందో, ఇక్కడ కూడా రొటేషన్ విధానం తప్పకుండా పాటిస్తాము. ఈ విషయంలో ఒక చట్టం కూడా తీసుకురాబోతున్నాము. ఈ సమావేశాల్లోనే అది పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు మార్కెట్ కమిటీల్లో కల్పించిన ఈ రిజర్వేషన్ ఒక చట్ట రూపంలో ఉంటే బాగుంటుందని ప్రభుత్వం భావించింది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, కమిటీ వ్యవధి ఇంతకుముందు మూడు సంవత్సరాలు ఉండగా, మీరు అమెండ్‌మెంటు ద్వారా దానిని ఒక సంవత్సరం చేసినారు. సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టి, విషయం అర్థం చేసుకునే లోపు వారి పదవీ కాలం ముగిసిపోతుంది. కాబట్టి కనీసం మూడు సంవత్సరాలు చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, డైరెక్టర్ల విషయంలో రిజర్వేషన్ ఇప్పటికే అమలులో ఉంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలు... అందరికీ కూడా గతంలో ఏ పద్ధతయితే ఉందో, దానిని యధావిధిగా మేము కొనసాగిస్తున్నాము. వారు చెప్పిన కాలపరిమితి పెంపు విషయాన్ని, గౌరవ సభ్యులందరి అభిప్రాయాలు తీసుకుని, మార్పులు, చేర్పులు చేయడం జరుగుతుంది.

## రెండు పడక గదుల ఇళ్ల పథకము

ప్రశ్న నెం.1075(53)

సర్వశ్రీ ఎన్. రామచంద్రరావు, సభావత్ రాములు నాయక్, శ్రీమతి ఆకుల లలిత. ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అమలవుతున్న రెండు పడక గదుల గృహ నిర్మాణ పథకానికి కేంద్ర ప్రభుత్వం వాటా విరాళమిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వ్యాచింగ్ గ్రాంటు ఎంత;

ఇ) రెండు పడక గదుల గృహ నిర్మాణ పథకంలో రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;

ఈ) లబ్ధిదారులకు రెండు పడక గదుల గృహాలను కేటాయించేందుకు ఎంఎల్‌సీలకు కోటాను సమకూర్చే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

గౌరవ గృహ నిర్మాణ శాఖ మాత్యులు (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- అ) అవునండీ. (పట్టణ గృహ నిర్మాణం కోసం)

ఆ) పట్టణ గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.261కోట్లను ఇది వరకే విడుదల చేసింది. రాష్ట్రప్రభుత్వ వాటాగా రూ.1512కోట్లు ఇచ్చింది.

ఇ) అవునండీ.

<u>గ్రామీణ ప్రాంతాలలో:</u> జిల్లాలలో ఎస్‌సి & ఎస్‌టిలకు 50 శాతం, మైనారిటీలకు 7 శాతం, ఇతరులకు 43 శాతం.

<u>పట్టణ ప్రాంతాలలో:</u> ఎస్‌సి – 17 శాతం, ఎస్‌టి – 6 శాతం, మైనారిటీలు – 12 శాతం.

ఈ) లేదండీ.

శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం- మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, ఈ డబుల్ బెడ్ రూం కార్యక్రమం ఏదైతే ఉందో అది చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. కేంద్రంలోని పట్టణ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వానికి దాదాపు లక్ష ఇళ్లను శాంక్షన్ చేయడం జరిగిందని పేపర్లో చూడడం జరిగింది. ఈ సందర్భంలో ఇళ్లకేటాయింపు overlapping కాకుండా లబ్ధిదారులకు చేరాలన్నది మా కోరిక. ప్రజలు

అనేకమంది ఆశతో దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. హైదరాబాద్ నగరానికి 56,000 ఇళ్లు, అదే విధంగా జిల్లాలకు ఇళ్లు కేటాయించారు. ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేంద్రం కేటాయించిన ఇళ్లకు అదనంగా ఉన్నాయా? లేక రెండూ కలిపి ఈ కార్యక్రమం చేస్తున్నారా? తెలుపవలసిందిగా కోరుతున్నాను.

గత ప్రభుత్వాలు వాంబే పథకాలు, ఇందిరా వికాస్, ఇందిరా ఆవాస్ యోజన లేదా రాజీవ్ స్వగృహ వంటి అనేకమైన ఇళ్ల పథకాలు తీసుకువచ్చారు. చాలా ఇళ్ల నిర్మాణం మొదలై, మధ్యలో ఆగిపోయి ఉన్నాయి. ముఖ్యంగా జమార్ నగర్‌గాని, బండ్లగూడగాని లేదా ఇతర ప్రాంతాలలో వాంబే స్కీమ్ క్రింద లబ్ధిదారులు కొంత డబ్బు డిపాజిట్ చేసినప్పటికి కూడా ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. లబ్ధిదారులు ఇంకా వాటి కొరకు ఎదరు చూసే పరిస్థితి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క ఆలోచన ఏ విధంగా ఉందో తెలుపవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం మన తెలంగాణలో మొదటిసారి చేపట్టినందుకు మన ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం కేటాయించారు. నగరంలో లక్ష ఇళ్ల నిర్మాణం చేస్తామంటున్నారు. ఆటో డ్రైవర్లు, రోజువారి కూలీలు, ఇళ్లలో పనిచేసే వారిలో ఎస్సీ, ఎస్టీలు ఉంటారు. నగరంలో నిర్మించే ఇళ్లలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుంది.

ప్రతి నియోజక వర్గంలో ఎమ్మెల్యేకి ఇళ్ల కేటాయింపులో కొంత కోటా ఇస్తున్నారు. కౌన్సిల్‌ను పెద్దల సభ అంటారు. కానీ ఎమ్మెల్సీలకు ఇళ్ల కేటాయింపులు అసలు కోటానే లేదు. కనీసం వంద ఇళ్లన్నా కేటాయిస్తే బాగుంటుంది. మేము కూడా ప్రజలతో సంబంధాలు కలిగి ఉంటాము. ఎమ్మెల్యేలకు నాలుగు వందల ఇళ్లు కేటాయించినప్పుడు, ఎమ్మెల్సీలకు వంద ఇళ్లన్నా కేటాయించవలసి ఉంది. ఆ రకంగా మీరు మా గౌరవాన్ని పెంచినవారవుతారని మీ ద్వారా మంత్రివర్యులకు తెలియపరుస్తున్నాను.

(ASSEMBLY CONSTITUENCY)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): Single supplementary صاحب!

GHMC limits میں ایک لاکھ گھر بنانے کا آپ نے جو اعلان کیا، میں اس کا خیر مقدم کرتا ہوں لیکن صاحب۔۔۔

Sir, according to 2011 census, in Hyderabad under GHMC limits alone, there are about 1487 slums, where more than 22 Lakhs population stays. This comprises of about 5 Lakhs + families which are living in slums in GHMC limits. So my question through you, Chairman Sir, to the Hon'ble Minister is, whether the Government is planning to increase the number of houses for the GHMC limits so that they can cater to all the slums, which are there, because, earlier the Hon'ble Chief Minister saab has announced that Hyderabad will be made slum-free. So, this is there Sir.

اور ساتھ میں یہ ہے صاحب کہ ان تمام گھروں کو بنانے کے لئے فنڈ کس طریقے سے آنے گا phase manner میں کس طریقے سے ہوگا، یہ میں ہمارے محترم منسٹر صاحب سے جاننا چاہتا ہوں۔

శ్రీమతి ఆకుల లలిత (శాసన సభ నియోజకవర్గం) అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో మొత్తం 718 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొదటి విడతగా 117 గ్రామ పంచాయతీలకే 7515 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. రూరల్ ఏరియాలకు రూ.5,04,000, మౌలిక సదుపాయాలకు రూ.1,25,000, పట్టణ ప్రాంతాలకు రూ.5,30,000, మౌలిక సదుపాయాలకు రూ.75,000 కేటాయించడం జరిగింది. వాటి నిర్మాణానికి ఎవరూ టెండర్లకు రావడం లేదు. కాబట్టి ఆ మొత్తాన్ని పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా తెలుపవలసిందిగా కోరుతున్నాను. గతంలో మా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు 16,818 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. కాని వాటికి ఇంతవరకు బడ్జెట్ విడుదల చేయలేదు. దీనికి సుమారు రూ.100కోట్లు

కేటాయించినట్లయితే ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని తెలియజేస్తున్నాను.

హైదరాబాద్‌లో బండ్లగూడ ప్రాంతంలో గత ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. అక్కడ అనేక అపార్టుమెంట్లు ఖాళీగా ఉన్నాయి కాబట్టివాటిని బీద మరియు అల్పాదాయ వర్గాల వారికి కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రిగారు పేదల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రెండు పడకగదులు, ఒక హాలు, ఒక వంటగది, రెండు బాత్ రూంలతో ఇళ్లను నిర్మించినట్లయితే ఆ కుటుంబం మంచి వాతావరణంలో జీవిస్తారని వారు భావించారు. భారతదేశంలో ఇరవైతొమ్మిది రాష్ట్రాల్లో ఎక్కడా లేనటువంటి విధంగా తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణపు పనులు మొదలుపెట్టి, హైదరాబాద్ IDH కాలనీలో 396 ఇళ్లు పూర్తి చేసుకున్న తరువాత, హైదరాబాద్‌తో సహా, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలందరూ ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు కావాలనే సంకల్పంతో ఉన్నారు. అందుకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

గౌరవ సభ్యులు రామచంద్రరావుగారు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల నిర్మాణం గురించి అడిగారు. కేంద్ర ప్రభుత్వం 80,800 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. గత సంవత్సరం 33,229 ఇళ్లకు నిధులు విడుదల చేయడం జరిగింది. మొత్తం సెంట్రల్ షేర్ రూ.498.43కోట్లు. అందులో రూ.261.74లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రిలీజ్ చేయడం జరిగింది. ఒక ఇంటికి రూ.1,50,000 చొప్పున కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఇందులో రాష్ట్ర వాటా రూ.1511.91కోట్లు. గ్రామీణ ప్రాంతంలో ఒక ఇంటికి రూ.5,04,000, మౌలికవసతులకు రూ.1,25,000. పట్టణ ప్రాంతంలో రూ.5,30,000, మౌలిక వసతులకు రూ.75,000. అందుకు అనుగుణంగా కేంద్రం వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా కలిపే మొత్తం ఇళ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది. ఆ విధంగా రెండూ కలిపే ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. పట్టణ ప్రాంతంలో రూ.6,05,000 వరకు వ్యయమవుతుంది.

అలాగే రాములు నాయక్‌గారు ఎస్టీలకు రిజర్వేషన్ గురించి అడిగారు. గ్రామీణ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్ ఇప్పటికే అమలులో ఉంది. పట్టణ ప్రాంతంలో ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం ఇవ్వడం జరిగింది. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఉంది. దీనిని పెంచవలసిందిగా వారు కోరడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తుంది. అలాగే రజ్వీ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా GHMC పరిధిలో ఇప్పటికే లక్ష ఇళ్లు ఇవ్వడం జరిగింది. స్లమ్ ఏరియాల గురించి కలెక్టర్లతో చర్చించడం జరిగింది. స్లమ్ ఏరియాల్లో G+9 ఇళ్ల నిర్మాణం జరుపుతాము. హైదరాబాద్‌లో లక్ష కంటే ఎక్కువ ఇళ్లను కూడా నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి ఒక్క కుటుంబానికి ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నది ముఖ్యమంత్రిగారి సంకల్పం. గత సంవత్సరం 65,000 ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం కొరకు రూ.860కోట్లు ప్రభుత్వ పరంగా తీసుకొని వివిధ హడ్కో, ఇతర సంస్థల ద్వారా తీసుకొని ఇండ్ల నిర్మాణం కొరకు ముందుకెళ్లడం జరుగుతోంది.

**10.40 ఉ.** ఇళ్ల నిర్మాణం కొరకు ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగింది. వరంగల్ జిల్లాలో ఇప్పటికే నిర్మాణ పనులు మొదలైనాయి. ఇతర జిల్లాలలో కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. త్వరలోనే వాటి నిర్మాణం పూర్తిచేసి, లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను స్వాధీనపరచడం జరుగుతుంది.

గౌరవ సభ్యురాలు లలితగారు నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. ఆ విధంగా నిర్మాణం మొత్తం పూర్తయిన 55,000 ఇళ్లకు డబ్బులు చెల్లించడం జరిగింది. ఇళ్లు పూర్తయిన మిగిలిన చోట్ల ఇతర కులాలకు రూ.70,000, ఎస్సీలకు లక్ష రూపాయలు, ఎస్టీలకు ఒక లక్ష, ఐదు వేల రూపాయలు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చెల్లించడం జరుగుతుంది. ఎందుకంటే అందులో కొన్ని అవకతవకలు జరిగినట్లు సిబి సిఐడి నివేదిక

సమర్పించింది. కాబట్టి నిర్మాణం పూర్తయిన చోట, రెవెన్యూ డిపార్ట్‌మెంటు వారు ఆ మేరకు సర్టిఫికెట్ ఇచ్చినట్లయితే, డబ్బు చెల్లించడం జరుగుతుంది. ఎటువంటి అవకతవకలు లేని నిర్మాణాలకు పేమెంటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, నేను ఎమ్మెల్సీల కోటా గురించి మంత్రిగారిని కోరాను. ఎమ్మెల్యేల కంటే ఎమ్మెల్సీల పరిధి ఎక్కువ. సుధాకర్ రెడ్డిగారుగానీ, పూల రవీందర్ గానీ, జనార్ధన్ రెడ్డిగారు గానీ రెండుమూడు జిల్లాలకు ప్రాతినిధ్యము వహిస్తుంటారు. కాబట్టి మాకు కూడా కొంచెం అవకాశం కల్పించవలసిందిగా సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు నాయక్ గారు అడిగినట్లు ప్రస్తుతం ఎమ్మెల్యేలకు మాత్రమే కోటా ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీలకు కోటా గురించి ఎక్కడా లేదు. ఈ విషయంలో ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లయితే ఆలోచన చేయడం జరుగుతుంది.

అదే విధంగా గౌరవ సభ్యురాలు లలితగారు అడిగినట్లు GHMC పరిధిలో వ్యాంబేగాని, రాజీవ్ స్వగృహ గాని జరిగిన ఇళ్ల నిర్మాణంలో ఎన్నో పెండింగ్‌లో ఉన్నాయి. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని వేసి, చర్చిండం జరిగింది. వాటి నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేసి, లబ్దిదారులకు వీలైనంత త్వరలో అందజేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, యునానిమస్‌గా అన్ని రాజకీయ పార్టీల నుండి నేను కోరేది ఏమిటంటే ఎమ్మెల్యేలకు ఇళ్ల గురించి నామినేట్ చేసే అధికారం ఇచ్చినారు. అలాంటిది కనీసం అందులో 50 శాతం అన్నా ఎమ్మెల్సీలకు ఇవ్వాలి. నిజం చెప్పాలంటే రాజ్యసభలో ఎం.పి.లతో సమానంగా వారికి అధికారం కల్పించారు. ఇక్కడ కూడా మీరు ఆ రకంగా ప్రయత్నం చేయండి. ఒక్కొక్క పార్టీ నుండి ఒకరిని డెలిగేషన్‌గా తీసుకువెళితే, గౌరవ ముఖ్యమంత్రిగారిని రెక్వెస్ట్ చేసుకుంటాం. చిన్న సవరణ చేస్తే సరిపోతుంది. ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలకు కూడా కొంత కోటాయిస్తే సరిపోతుంది. కాబట్టి మీరే దానికి లీడ్ తీసుకుని, మమ్మల్ని ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకుపోయే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, ఎమ్మెల్యేలతో పాటు, ఎమ్మెల్సీలకు కూడా కొంత కోటా ఇవ్వాలని డిమాండ్ ఉంది. మేము దాన్ని లీడ్ చేయడం కాదు. మీరే వెళ్లి వారిని అడగండి. సభలో చర్చకు వచ్చిన విషయం మేము కూడా వారి దృష్టికి తీసుకువెళతాము. గౌరవ సభ్యులు ముఖ్యమంత్రిగారిని రెక్వెస్ట్ చేయండి. వారు అంగీకరిస్తే, ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుంది.

### ప్రభుత్వ శాఖల ప్రకటనలు

ప్రశ్న నెం.1168(55)

శ్రీ ఫారూక్ హుస్సేన్, ఎం.ఎల్.సి.:–గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) ప్రభుత్వ శాఖలు తమ ప్రకటనలను సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ ద్వారా మాత్రమే ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలో ఇవ్వడం తప్పనిసరా ;

బి) అయితే, ఆ వివరాలేమిటి ;

సి) మైనారిటీల సంక్షేమ శాఖ ఈ విషయంలో ఆదేశాలను పాటించడం లేదన్న విషయం వాస్తవమేనా ;

డి) అయితే, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ ( శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):–

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! Question No.(a) جی ہاں جناب۔ صاحب (b) جی
او نمبر 22.9.1994 dated 37 ایوان میں پیش کر دیا گیا صاحب۔ (c) جی نہیں جناب۔ ایک دو اشتہارات
emergency میں اردو اکاڈمی سے دئے گئے صاحب۔ اور (d) اس کا سوال ہی پیدا نہیں ہوتا۔

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, మన ఉప ముఖ్యమంత్రిగారు మైనారిటీ శాఖలో ఆదేశాలను పాటించడం లేదన్న విషయం వాస్తవమేనా అని అడిగిన ప్రశ్నకు లేదని సమాధానం చెప్పారు. కాని మాకు ఉన్న సమాచారం ప్రకారం ప్రభుత్వ ఆదేశాలను మైనారిటీ

శాఖ పాటించడం లేదు. ఏదయినా సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకి ప్రకటనలు ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క ఆదేశాలు ఉన్నటువంటి సందర్భంలో, దీనికి సంబంధించి క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! ممبروں نے جو کہا، وہ صحیح ہے۔ پورے اشتہارات آتے ہیں صاحب، I&PR سے آتے ہیں، مگر emergency میں مولانا ابوالکلام آزاد کی پیدائش پر ایک پروگرام کیا گیا تھا، اور اردو زبان کے ساتھ کافی ناانصافی ہوئی صاحب۔ چھوٹے چھوٹے اردو پیپرس کے لئے کبھی، اس کے علاوہ کبھی بھی نہیں دیا گیا صاحب۔ چونکہ اس وقت emergency آ گئی تھی، اس وقت holidays تھے، اس وجہ سے دینا پڑا مگر کبھی بھی I&PR کے through کی advertisement دیا جاتا ہے۔ اردو ڈپارٹمنٹ کی طرف سے، اردو اکاڈمی کی طرف سے کبھی بھی نہیں دیا گیا صاحب۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! میرا آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے ایک سوال ہے۔ اردو زبان تلنگانہ کی دوسری بڑی زبان ہے، official language, 2nd language ہے، لیکن جو advertisement آ رہے ہیں، میں تو اردو اکاڈمی کے بارے میں نہیں بول رہا ہوں۔ General جو سرکاری محکموں سے advertisements آ رہے ہیں، اردو زبان جو 2nd Official Language ہے، اس کو اس کا جائز حق نہیں دیا جا رہا ہے، کوئی بھی محکمہ میں نہیں آ رہا ہے، تلگو میں آ رہا ہے، انگریزی میں آ رہا ہے، اردو اشتہار اردو اخبارات میں نہیں ہیں، تلگو اور انگریزی اخبارات میں آ رہے ہیں۔ اسی طریقہ سے تلگو اخبارات میں اردو کا سرکاری اشتہار بھی آنے دیجئے، کیونکہ وہ 2nd Official Language ہے اور اس پر عمل نہیں ہو رہا ہے۔ اس کے لئے آپ I&PR کے کمشنر کو پابند کیجئے۔ HODs کو پابند کیجئے کہ جو زبان دوسری سرکاری زبان ہے، اس کو ہر سرکاری پروگرام میں اس کو بھی جگہ دی جائے۔ دوسری چیز، اردو اکاڈمی، آندھرا پردیش schedule کے حساب سے ابھی تک divide نہیں ہوئی۔ تمام محکمہ bifurcate ہو گئے ہیں، لیکن ابھی تک اردو اکاڈمی bifurcate نہیں ہوئی ہے۔ ملازمین پریشان ہیں، libraries بند ہیں، تنخواہیں نہیں آ رہی ہیں۔ وہ technical problem ختم کرنے کے لئے آپ تھوڑا personal interest لیجئے، وہ bifurcation کمیٹی کیوں نہیں دے رہی ہے۔ چیف سکریٹری کے پاس ہے بول رہے ہیں۔ اس کو آپ کتنے دن میں حل کریں گے؟

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): ہمارے Leader of Opposition محمد علی شبیر صاحب نے کہا کہ اردو اخبارات میں بھی اشتہارات آنے چاہئیں جیسا تلگو اور انگریزی میں اشتہار آ سکتا ہے، I&PR سے میٹنگ کر کے ضرور توجہ دی جائے گی۔ دوسری چیز اردو اکاڈمی، اس کو bifurcate کرنے کے لئے کافی تاخیر ہو گئی ہے۔ تلنگانہ اور آندھرا کی اردو اکاڈمی، میں سمجھتا ہوں کہ اسمبلی سیشن کے بعد خود میں پوری پوری کوشش کرتے ہوئے اس کو separate کروا لیں گے۔ شکریہ صاحب۔

## బిపిఎల్ మరియు నూతన రేషన్ కార్డుల జారీ

ప్రశ్న నెం.1235(56)

శ్రీ వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి. :- గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక & పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేసిన రేషన్ కార్డులకు అనుసంధానించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం కొత్త రేషన్ కార్డులు బిపిఎల్ కార్డులను జారీ చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని జారీ చేయడమవుతుంది?

గౌరవ ఆర్థిక, ప్రణాళిక & పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- అ) లేదండీ.

ఆ) ఆహార భద్రత కార్డులను జారీ చేయడానికి లబ్ధిదారుల డేటా గుర్తింపు ఎంపిక, డిజిటైజేషన్‌ను పూర్తి చేసి, వంద శాతం ఆధార్ ఫీడింగ్‌ను పూర్తి చేయడమయింది. తద్వారా, నకిలీ/అనర్హత/ఉనికిలో లేని వ్యక్తుల ఆహార ధాన్యాలను తీసుకోవడాన్ని నివారించడానికి, మరియు ఆహార ధాన్యాల మళ్లింపును నిరోధించేందుకు వీలుగా నకిలీ, ఉనికిలో లేని లబ్ధిదారుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నది. రేషన్ కార్డులను జారీ చేయని కారణంగా పిడిఎస్ క్రింద లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడానికిగాను ప్రభుత్వం, ఇతర నిత్యావసర సరుకులతోపాటుగా 2015 జనవరి 1వ తేదీ నుండి కుటుంబంలోని వ్యక్తుల సంఖ్యపై ఎటువంటి గరిష్ట పరిమితి లేకుండా డైనమిక్ కీ రిజిస్టరులో వివరాల ప్రాతిపదికను నెలకు ఒక వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని మరియు ఒక కిలోకు రూ.1/- చొప్పున అంత్యోదయ అన్న యోజన లబ్ధిదారులకు 35 కిలోలను ప్రభుత్వం జారీ చేస్తున్నది.

ఇ) డేటా బేసును ప్రక్షాళన చేసిన వెంటనే వాస్తవ కుటుంబాలన్నింటికీ ఆహార భద్రతా కార్డులను జారీ చేయడమవుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్(నామినేటెడ్) : అధ్యక్షా, నకిలీ లబ్ధిదారులను ఏరివేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. మేము ఆ విషయం పత్రికల్లో కూడా చూసాము. ఏ సంక్షేమ కార్యక్రమమైనా నిజమైన లబ్ధిదారుడికి చేరాలి. అందులో ఎటువంటి సందేహం లేదు. చాలా కాలంగా ఈ రేషన్ కార్డుల జారీ విషయంలో తాత్సారం జరుగుతుందన్న విషయం ప్రజల్లో ఉంది. రేషన్ కార్డులను ఇష్యూ చేయకపోవడం వలన దాదాపు రూ.18 కోట్ల వరకు అదనపు భారం ప్రభుత్వంపై పడుతున్నదని నేను సేకరించిన సమాచారం బట్టి తెలుస్తున్నది. అది నిజమయితే, మనం కార్డులు ఇష్యూ చేసిన దానికంటే ఎక్కువ భారం మోస్తున్నట్లుగా అర్థమవుతుంది. కాబట్టి దయచేసి ఎప్పటిలోగా రేషను కార్డులను ఇష్యూ చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవ అంశం వివిధ సంక్షేమ పథకాలను కూడా ఈ రేషన్ కార్డుతో అనుసంధానం చేసే ఆలోచన కూడా ఉందని చెబుతున్నారు. అది వాస్తవమేనా, ఒక వేళ కాకపోతే ఎప్పటినుండి చేస్తారు అనే విషయం స్పష్టంగా తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం అదనపు భారం మోయడం కరెక్టు కాదు కాబట్టి, కొత్త కార్డులను ఎప్పటిలోగా ఇస్తారనే విషయం కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు(స్థానిక సంస్థలు- హైదరాబాద్): అధ్యక్షా, ఇటీవల పౌర సరఫరాల శాఖ చాలా చక్కగా పనిచేస్తున్నది. ప్రతి కుటుంబానికి ఆరు కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతున్నది. సంతోషం. కానీ, కిరోసిన్ కోటా విషయానికి వచ్చేసరికి కొంత నిర్లక్ష్యం జరుగుతున్నది. మన రాష్ట్రానికి కేటాయించిన కోటాను పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నాము. 16,000 KL మన రాష్ట్రానికి కేటాయిస్తే, మనం కేవలం 12,500 KL మాత్రమే ఉపయోగించుకున్నాము. మనం ఒక కుటుంబానికి ఆరు కేజీల బియ్యం ఇచ్చినప్పుడు, అదే ప్రపోర్షనేట్‌లో కిరోసిన్ ఎందుకు కేటాయించలేక పోతున్నాము? పట్టణ ప్రాంతాలలో ఈ రోజు కిరోసిన్ ఆరు లీటర్లు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రెండు లీటర్ల చొప్పున ఇస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి కేవలం ఒక లీటరు మాత్రమే ఇస్తున్నారు. మన దగ్గర కిరోసిన్ సరిపోను నిల్వ ఉన్నప్పటికీ, దానిని యుటిలైజేషన్ ఎందుకు చేయలేకపోతున్నాము. అందుకని నాలుగు లీటర్లకు బదులు, ఆరు లీటర్లు ఇవ్వండి. బియ్యం ఒక మనిషికి ఆరు కిలోలు ఇస్తున్నట్లే, కిరోసిన్ కూడా అదే విధంగా ఆరు లీటర్లు ఇవ్వండి.

రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనకు రావలసిన కిరోసిన్ కోటా కూడా రాలేదు. మనకు రావలసిన వాటా కూడా వారు తీసుకుపోయారు. అధికారులు ఎవరూ కూడా దానిపై స్పందించలేదు. ఆ విధంగా మనకు నష్టం జరిగింది. ఉన్న కిరోసిన్‌ను కూడా యుటిలైజ్ చేయలేకపోతున్నాము. కాబట్టి దయచేసి ప్రజలకు అందించే కిరోసిన్ కోటాను పెంచవలసిదింగా కోరుతున్నాను. మనకు ప్రస్తుతం వస్తున్న కోటా లాప్స్ కాకుండా చూసుకుంటూ, ఇంకా అదనంగా ఎక్కువ కోటా తీసుకుని ప్రజలకు అందించాలని చెప్పి, మీ ద్వారా మంత్రిగారు ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, రేషన్ కార్డులు ఇష్యూ చేయకపోవడం వల్ల, ప్రభుత్వం పైన రూ.18 కోట్లు అదనపు భారం పడుతుందనేది నిజం కాదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పౌర సరఫరాల శాఖలో సమూలమైన మార్పులకి శ్రీకారం చుట్టడం జరిగింది. గతంలో తెల్ల కార్డు ఇవ్వాలంటే గ్రామీణ ప్రాంతంలో కేవలం రూ. 60,000 లోపు ఆదాయం ఉన్నవారికే అవకాశం ఉండేది. పట్టణ ప్రాంతంలో అయితే రూ.75,000 ఆదాయ పరిమితి ఉండేది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం చేసుకునే వారికి తడి పొలం మూడున్నర ఎకరాలు, మెట్టపొలం ఐదు ఎకరాలు అనే పరిమితి ఉండేది. వాటినన్నిటినీ సమీక్షించుకుని, గ్రామీణ ప్రాంతం అయితే రూ.1.50 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి, పట్టణ ప్రాంతం అయితే రూ. 2.00 లక్షల ఆదాయం లోపు ఉన్నవారికి, తడిపొలం ఐదు ఎకరాలు, మెట్టపొలం ఏడున్నర ఎకరాల లోపు ఉన్న వారందరికీ కూడా తెల్ల కార్డులు ఇవ్వాలని నిర్ణయించడం

జరిగింది. ఎక్కడైనా రైతులకు మూడున్నర ఎకరాల తడి పొలం ఉన్నా, ఏడున్నర ఎకరాల మెట్ట పొలం ఉన్నా, పంటలు పండక, అప్పులపాలైనాడని స్థానిక అధికారులు ధృవీకరిస్తే, అప్పుడు ఆ భూమితో కూడా నిమిత్తం లేకుండా తెల్ల కార్డు ఇవ్వాలనే గొప్ప సంకల్పానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో అన్నిటికీ తెల్ల కార్డే అన్నిటికీ మూలం అనే పద్ధతి ఉండేది. ఆరోగ్యశ్రీ కొరకైనా, ఇళ్ల కేటాయింపు కొరకైనా దేని కొరకైనా తెల్ల కార్డే గీటురాయిగా ఉండేది. దాని వలన ఫీజు రీయింబర్స్‌మెంటు దృష్టిలో పెట్టుకుని, ఇళ్లను దృష్టిలో పెట్టుకుని తెల్ల కార్డులను ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటున్నారు. ఆ ప్రయోజనాల కొరకే వారు తెల్ల కార్డుని వాడుకుంటున్నారు కాని, బియ్యం మాత్రం వాడుకోవడం లేదు. ఈ విషయం మా దృష్టికి వచ్చినప్పుడు, ఒక సబ్ కమిటీని వేయడం జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిగారు, ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ హరీష్ రావుగారు, అటవీ శాఖ మంత్రి శ్రీ జోగు రామన్నగారు, హోం శాఖామంత్రి శ్రీ నాయిని నర్సింహా రెడ్డిగారు దీనిలో సభ్యులుగా ఉన్నారు. అనేక విషయాలు కూలంకషంగా చర్చించుకుని, Ration cards are meant for only rice. ఇది బియ్యం తీసుకోవడానికే తప్ప, ఇతరత్రా లింకు పెట్టవద్దు అనే కీలకమైన నిర్ణయం తీసికోవడం జరిగింది.

**11.00 ఉ.** రేషన్ కార్డులు అనేవి ఒక్క బియ్యం ఇవ్వడానికి మాత్రమే తప్ప ఇతరత్రా పథకాలకు లింక్ పెట్టవద్దు. తద్వారా అనేక ఇబ్బందులు ఏర్పడటం జరుగుతుంది. గతంలో ప్రతి మనిషికి ప్రభుత్వం 4 కిలోల బియ్యం ఇచ్చేది. కుటుంబానికి 20 కిలోల కంటే ఎక్కువ ఇచ్చేది కాదు. నేటి ప్రభుత్వం ప్రతి మనిషికి 6 కిలోల బియ్యం ఇస్తుంది. ఆ కుటుంబంలో ఎంత మంది ఉంటే అన్ని 6 కిలోల చొప్పున ఇస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తెచ్చినప్పుడు, ఉమ్మడి రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలలో 1 కోటి 91లక్షల మందిని మాత్రమే గుర్తించారు. నేటి తెలంగాణ ప్రభుత్వం 2 కోట్ల 81 లక్షల మందిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించింది. ఉమ్మడి ఆంధ్రాలో ఉన్నప్పుడు సర్వే చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రీసర్వే చేయమని అడగడం జరిగింది. రీసర్వే చేయనప్పటికి 2 కోట్ల81 లక్షల మందికి సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. కోటాని పెంచమని అడ గడం జరిగింది. దానిని కూడా తోసిపుచ్చారు. కేంద్రప్రభుత్వం 1 కోటి 91లక్షల మందికి ఇచ్చినా, కిలోకి రూ.3 చొప్పున మనిషికి 5 కిలోలు ఇచ్చినా, తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా అదనంగా రూ.3,000 కోట్లను కేటాయించి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. సన్నబియ్యం కోసం రూ.700 కోట్లను కేటాయించడం జరిగింది.

కర్నె ప్రభాకర్ గారు అన్నట్లు కార్డులు కూడా తక్షణమే ప్రింట్ చేసి పేదలందరికి అందజేస్తామని తెలియజేస్తు న్నాము. ఇక కిరోసిన్ విషయంలో 100% గనుక గ్యాస్ కనెక్షన్స్ జారీ చేస్తే వెంటనే ఈ కిరోసిన్ కోటా పథకం కేంద్రం రద్దు చేస్తుందని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 10 లక్షల గ్యాస్ కనెక్షన్స్ సి.యస్.ఆర్. క్రింద, మరొక 10 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కి డబ్బులు కేటాయించి దశల వారీగా గ్యాస్ కనెక్షన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు 6 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. మరొక 14 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వవలసి ఉంది. వాటిని కూడా మంజూరు చేస్తామని చెపుతున్నాను. గ్యాస్ కనెక్షన్స్ ఎక్కువగా ఇవ్వడం జరుగుతుంది, కాబట్టి కిరోసిన్ ఎక్కువగా వచ్చే అవకాశం లేదు. ఈనాడు అర్బన్ ఏరియాలో 4 లీటర్ల కిరోసిను, రూరల్ ఏరియాలో 2 లీటర్ల కిరోసిను గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఇవ్వడం జరుగుతుంది. గ్యాస్ కనెక్షన్ ఇచ్చిన తరువాత కేంద్రం ఆ కోటాను కూడా మంజూరు చేయదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కర్నె ప్రభాకర్: మంత్రిగారి సమాధానంతో నేను సంతృప్తి చెందలేదు. నేను కోట్ చేసిన రూ.18 కోట్ల విష యం పత్రికల్లో వచ్చిన విషయాన్ని మాత్రమే గుర్తు చేసాను. పత్రికలలో వచ్చే ప్రతిది నేను నిజమనను, కానీ అక్కడ నుండి సమాచారం తీసుకొని మాత్రమే నేను మాట్లాడినాను. రెండ వది కార్డులు ఇస్తే దానికి రూ.7 లేదా 8 కోట్లు ఖర్చు అవుతుంది. నేను నెలరోజుల క్రితం పేపర్‌లో చూసాను

దానికి టెండర్ కూడా ఇవ్వడం జరిగింది. జాప్యం జరగడానికి గల కారణం అడిగితే దానికి సమాచారం చెప్పక పోగా, ఎప్పుడు ఇస్తారు అన్న దానికి తొందరలో ఇస్తారు అన్నారు. తొందరలోనే అంటే వచ్చే నెలలో ఇస్తారా? లేకరెండు నెలలు పడుతుందా తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి (స్థానికసంస్థలు– మెదక్) : మొదటి ప్రశ్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పథకాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డ్సుతో అనుసంధానం విషయం వాస్తవమేనా? రెండవ ప్రశ్న ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే ప్రకారం నూతన రేషన్ కార్డ్స్ ఇస్తారా? దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలవారికి కార్డ్సు జారీ చేసే కార్యక్రమం ఉందా? మూడవ ప్రశ్న ఈ కార్డ్సు జారీ చేస్తే ఎప్పటిలోగా జారీ చేస్తారు?

మిస్టర్ ఛైర్మన్‌: దయచేసి మంత్రులు ప్రశ్న ఎంత ఉందో, జవాబు అంత ఇవ్వగలరు.

శ్రీ ఈటల రాజేందర్‌: ప్రశ్న వేసిన గౌరవ సభ్యులు రాలేదు. రాకపోవడం వల్ల వేరే గౌరవసభ్యులు అడిగారు. నేను సమాధానం చెప్పేటప్పుడు గౌరవ సభ్యులు లేరు. This card is meant only for rice, but not for other purposes. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన కార్డుకు ఇది కొనసాగింపా అన్నారు, ఇది కొనసాగింపు కాదు. గతంలో కార్డ్సు ఇవ్వడం జరిగితే మరలా ఇచ్చేవారు కాదు. నేడు క్లోజ్, ఓపెన్ అనేటువంటి కార్యక్రమాలు లేవు. 365 రోజులు ఇవ్వడం జరుగు తుంది. కొత్త కుటుంబాలు, కొత్త వ్యక్తులు రావడం, మరి కొంతమంది మరణించడం జరుగుతుంది. కాబట్టి 365 రోజులు ఇవ్వడం జరుగుతుంది. గతంలో ఎవరైనా చనిపోతే తీసివేయడానికి, కొత్త వాళ్లు వస్తే దానిలో చేర్చడానికి చాలా కష్టంగా ఉండేది. ఈ నెలలో89 లక్షల కుటుంబాల వారికి రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కోటా వచ్చే నెలలో పెరగను న్నాయి. సమగ్రమైన సమాచారం రావలసి ఉంది వచ్చిన వెంటనే ఈ కార్డ్సు మార్చి, ఏప్రిల్ నెలలలో ఇవ్వాలని నిర్ణయించడమైనది. పింక్ రంగులో ఇచ్చే కార్డు మాత్రమే పేదల కార్డుగా గుర్తిస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్‌: ప్రశ్న నెం. 1081, ఈ ప్రశ్నకు ముందుగా యువ నాయకుడు, అనేక పదవులు నిర్వహించినటువంటి పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి మన కౌన్సిల్ తరుపున, మన సభ్యులందరి తరుపున షిరిడీ సాయిబాబా ఆశీస్సులు ఉండా లని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**నకిలీ పట్టా పాస్ పుస్తకాలు**

ప్రశ్న నెం. 1081(57)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కొన్ని నకిలీ పట్టా పాస్ పుస్తకాలు చలామణిలో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) కొన్ని అసాంఘిక శక్తులు బ్యాంక్ రుణాలు తీసు కుంటూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):– అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) నకిలీ పట్టా పాసు పుస్తకాలతో రుణాలను పొందిన దోషులపై క్రిమినల్‌కేసులను నమోదు చేయడమైంది. కేసులు విచారణ దశలో ఉన్నాయి.

11.10 ఉ. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, వరుస కరువులతో గ్రామాలలో రైతాంగం చాలా ఇబ్బందుల్లో ఉంది. ఈక్వశ్చన్‌కి రొటీన్‌గా ఇచ్చే ఆన్సర్‌లా కాకుండా కొద్దిగా మనసు పెట్టవలసిన క్వశ్చన్ ఇది. సామాన్య రైతు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడు. ఒర్జినల్‌గా తాను పట్టేదారు అయినప్పటికీ ఆ భూమి మరొకరి పేరు మీద ఉంటుంది. ఈమధ్యలో కొంతమంది రెవెన్యూ అధికారులు ఎంటరై ఈవిధంగా చేస్తున్నారు. మొత్తం రెవెన్యూ యంత్రాంగాన్ని నేను బ్లేమ్ చేయడం లేదు. తల్లాడ మండలంలో 20, 30 కేసులు నాదృష్టికి వచ్చాయి. మా కల్లూరు మండలంలో కూడా ఉన్నాయి. నేను స్వయంగా

ఒకటికి ఇరవైసార్లు క్రాస్‌చెక్ చేసి, ఈ పెద్దల సభ నుండి సమాధానం రాబట్టడానికి, నిజమైన చట్టబద్ధంగా చెందవలసిన హక్కుదారైన రైతుకి భూమి చెందాలనే ఉద్దేశ్యంతో ఈ క్వశ్చన్ వేశాను. సమయం తక్కువగా ఉంది రైతుల లిస్టును చదవాలంటే. ఒక నోట్ ద్వారా ఆ లిస్టును రెవెన్యూ శాఖామాత్యులకు పంపిస్తాను. మీరు ఎంక్వైరీ చేయండి. ఒర్జినల్ హక్కుదారున్ని కాదని ఆ భూమి వేరే వాళ్ల పేరు మీద ఉంటోంది. అతను బ్యాంకుల్లో ట్రాక్టర్లు తీసుకుంటున్నాడు, రకరకాలుగా చేస్తున్నారు. నా భూమి ఇంకొకడి పాసుపుస్తకంలో ఎలా వచ్చిందని ఎమ్మార్వో ఆఫీసుల దగ్గర రైతులు ధర్నా చేస్తున్నారు. అలాంటి పరిస్థితులున్నాయి. తల్లాడ మండలం, కల్లూరు మండలం ఇవే కాదు, రాష్ట్రంలో అంతటా ఈ సమస్య ఉన్న నేపథ్యంలో మీరు స్ట్రిక్ట్ విజిలెన్స్ పెట్టి ఎంక్వైరీ చేయండి.

ఇప్పుడు మీరు ఈ–పహాణీ కూడా జారీ చేస్తున్న నేపథ్యం ఉంది. రైతుకు ఎంత దురదృష్టమంటే, తన ఒర్జినల్ భూమిని కాపాడుకోవడానికి కాళ్లు అరిగేలా తిరగాలి, వ్యవస్థ అలా వుంది. మీరు అనొచ్చు, మీరే చాలా కాలం పరిపాలించారు, మీకంటె ముందు బ్రిటిష్ వాళ్లు కూడా పరిపాలించారని అనొచ్చు. కానీ భూమి హక్కుదారు ఎవరైతే రైతు ఉన్నారో అతన్ని కాపాడవలసిన బాధ్యత మనమీద ఉందని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది వీకర్ సెక్షన్స్ వాళ్లున్నారు. యస్సీ, యస్టీ, బిసి వర్గాలకు చెందిన వాళ్లున్నారు. హక్కుదారు హక్కుదారునిగానే ఉండాలి. కానీ అలా లేదు. ధర్నాలు చేసే పరిస్థితులను రానీయకండి. ఈ–పహాణీ తీసుకోవడంలో రైతులకు కొన్ని ఇబ్బందులున్నాయి. కొత్త సిస్టంలో మొత్తం ఆన్‌లైన్ చేస్తున్నారు. దయచేసి రైతులను ముందు ఎడ్యుకేట్ చేయండి. రైతులు ఇల్లిటరేట్స్ కాబట్టి ఈ–పహాణీ తీసుకునే టైములో మోసపోతున్నారు. రైతుల అమాయకత్వాన్ని దళారీలు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. రైతుల ఒర్జినల్ హక్కులు కాపాడండి, దొంగ పాసుపుస్తకాలను అరికట్టండి.

కొత్తగా రెమిడియల్ స్టెప్స్ తీసుకురావడానికి ఈ–పహాణీ జారీ చేసే కార్యక్రమం చేస్తున్న నేపథ్యంలో ముందు రూరల్ మాస్‌ని మీ ఎమ్మార్వోల ద్వారా, గ్రామ సభల ద్వారా, గ్రామ కార్యదర్శుల ద్వారా ఎడ్యుకేట్ చేయండి. ఈ లోన్లకు సంబంధించి కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఒకే దఫా రుణ మాఫీ చేయకపోవడం వల్ల కూడా ఇబ్బందులున్నాయి. రుణాలు రాకపోవడం వల్ల ఇబ్బందులున్నాయి. రైతుల ఆత్మహత్యలు జరగడానికి కూడా ఇదొక కారణం. చెప్పులు అరిగేంత వరకు తిరిగినా బ్యాంకుల దగ్గర అవమానం, రెవెన్యూ సెక్రటరీ దగ్గర అవమానం, ఇక రైతు ఎక్కడకి పోవాలి? ప్రైవేటు వడ్డీ విపరీతంగా ఉంటోంది, ఎక్కడ తీసుకోవాలి లోన్లు? ఒర్జినల్‌గా తన భూమి హక్కులు తనకి లేవు. కాబట్టి సమాధానం రొటీన్‌గా కాకుండా మనసు పెట్టి పెద్దల సభలో చెప్పండి. దీన్ని సీరియస్‌గా చూడవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, రైతులకు సంబంధించి రూ.17వేల కోట్ల రుణాలను తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం, కెసిఆర్ గారు మాఫీ చేయడం జరిగింది. ఇప్పటికే మూడు దఫాలు మాఫీ చేయడం జరిగింది. ఇంకొక దఫా మాఫీ చేయవలసి ఉంది. గతంలో రైతుల పరిస్థితి ఎలా ఉండేదంటే – కాయకష్టాన్ని , కుబడుని అదృష్టాన్ని నమ్ముకుని రైతులు జీవించే పరిస్థితి ఉండేది. రైతు ఏడ్చిన రాజ్యం రాణించదు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగు పడదని కెసిఆర్ గారు రైతుల పరిస్థితిని మెరుగుపరచడానికి వ్యవసాయ రంగాన్ని, దానికి అనుబంధంగా ఉన్న మార్కెటింగ్, నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి పరచడం ద్వారా ఈ దేశానికి అన్నం పెడుతున్న రైతును ఆదుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అర్హులైన రైతులకు రుణాలు ఇస్తున్నపుడు కొంత మంది అనర్హులు కూడా దొంగ పాసుపుస్తకాలు పుట్టించి రుణాలు తీసుకోవడం జరిగింది. అలాంటి దొంగ పాసుపుస్తకాలు ప్రవేశపెట్టి లోన్లు తీసుకున్న వారి సంఖ్య ఎంత? ఆవిధంగా వాళ్లు రుణాలు పొందడం వల్ల ప్రభుత్వానికి కలిగిన నష్టం ఎంత? దాన్ని అరికట్టడానికి కేసులు పెడతామని ప్రభుత్వం అంటోంది. ఇంతకంటె పకడ్బందీగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా? పరిశీలించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): چیرمین صاحب! یہ کافی serious issue ہے۔ شہر میں fake patta passbooks کا patta passbooks ختم ہو کر کافی وقت ہو گیا۔ لیکن یہاں پر جو modus operandi جو چل رہا ہے، وہ پرانے پہانیوں میں tampering کرکے، ناموں کو بدل کے زمینوں پر قبضہ کر رہے ہیں۔ پورے land grabbers، اس میں عہدیدار بھی ملوث ہیں، آپ کو اس کو serious لینے کی ضرورت ہے۔ میں آپ کو ایک specific example دے رہا ہوں صاحب۔ I have all the documents which I will give to the Hon'ble Revenue Minister, Sy.No.54, 55, 56 of Bandlaguda Mandal, کروڑوں روپے کی property, اس میں tampering کرکے، اس میں نام add کرکے اس property پر قبضہ کروائے، and MRO has issued a Certificate on the tampered Pahani کہ یہ جائیداد so and so کو belong کرتی ہے، جبکہ یہاں پر شہر میں DSLR record ہے، کوئی Certificate جاری کرنے کی ضرورت نہیں ہے۔ So the Officials are hand in glove with the land grabbers and destroying this property. What is worst is that it is a wakf property. نوری شاہ درگاہ کی جائیداد پر یہ سارا ہوا ہے صاحب۔ اس میں میں محترم ریونیو منسٹر صاحب سے کہہ رہا ہوں کہ آپ ایک serious action لیجئے۔ آپ نے کہا کہ ہم criminal cases file کر رہے ہیں۔ آفیسرس کے اوپر بھی file کیجئے صاحب۔ The people who are corrupt are bringing a bad name to the Government. آپ ویسے عہدیداروں پر بھی ایکشن لیجئے اور ان پر بھی criminal cases ڈالئے تاکہ معلوم ہو کہ آپ serious ہیں۔ میں اس پر محترم ڈپٹی سی ایم صاحب سے جواب چاہتا ہوں۔

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసన సభ నియోజకవర్గం) : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డి గారు మరియు ఇతర సభ్యులు అడిగిన ప్రశ్న చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఈ పట్టా పాసుపుస్తకాలకు సంబంధించి ఒక పెద్ద రాకెట్ నడుస్తోంది. ఈరోజు కొత్తగా వచ్చింది కాదు, మొదటి నుంచీ జరుగుతోంది. దాని మీద మన ప్రభుత్వం దృష్టి సారించి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటే బాగుంటుంది. నా ల్యాండ్‌కి సంబంధించి వేరే వారి పేరు మీద పాసుబుక్ జారీ చేయబడింది. కాబట్టి ఆ బాధతో చెబుతున్నాను. పట్వారీ వ్యవస్థ నుంచి ఎమ్మార్వోలకు పోతుంది. మూడు నెలలు, ఆరు నెలల ముందే డబ్బులు తీసుకుంటారు, వాళ్లను తిప్పి తిప్పి చంపుతారు, పాసుపుస్తకాలు ఇవ్వరు. దానికి ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసే పద్ధతిని ఆలోచించండి. దీంట్లో లేకున్నా పి.టి. అని వాళ్లు స్వయంగా ఎంట్రీ చేస్తారు, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు తీసుకుంటారు. దీనికి ప్రత్యామ్నాయం చూడవలసిన అవసరం ఉంది. రజ్వీ గారు ప్రస్తావించిన విషయంపై నేను గత సెషన్‌లో ప్రశ్న వేశాను, ఆన్సర్ రాలేదు. షేక్‌పేటలో ముగ్గురు, నలుగురు అధికారులు కుమ్మక్కై వక్ఫ్ భూమిని ప్రైవేటు వ్యక్తుల పాలు చేశారు. గచ్చిబౌలిలో 28ఎకరాలు అన్యాక్రాంతం అయింది. కాబట్టి ఈ పట్టాదారు పాసుపుస్తకాల మార్పుకి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! جناب سدھاکر ریڈی صاحب، جناب این لکشمن راؤ صاحب، جناب رضوی صاحب، جناب یادو ریڈی صاحب! تلنگانہ بننے کے بعد ہم پورے کلکٹرس کو ایک خط بھیجے کہ آپ پورا سروے کرکے، آپ کے پاس جہاں جہاں duplicate patta passbooks ہیں، اس کے بارے میں ہم کو رپورٹ دو، اور بینکس میں جاکر انکوائری کرکے کہ جو duplicate passbooks بنا کر ڈبل ڈبل بینکوں سے لے رہے ہیں تو ہمارے پاس رپورٹ ہے صاحب۔ کھمم، کریم نگر، عادل آباد، ورنگل اور میدک ضلع میں کوئی بھی ایسا کیس نہیں ہے، البتہ نظام آباد میں 284 کیس ہیں۔ سدھاکر صاحب نے کہا کہ ان کے اوپر criminal cases بک کئے، اور تین چار لوگوں کے اوپر جالی پٹہ پاس بکس کے سلسلہ میں ٹی ڈی ایس بنائے گئے۔ اور کئی لوگ جیسے وجئے لکشمی میڈم ہیں Indian Overseas Bank میں duplicate patta passbooks سے لون لئے تھے، رپورٹ آنے پر ان پر criminal case بک کئے، وہ کیس چل رہے ہیں۔ محبوب نگر میں بھی 5 جالی پٹہ پاس بکس ہیں صاحب۔ رنگاریڈی اور وقار آباد میں 164 کیس بک کئے۔ ایسی بات نہیں ہے۔ ضرور اگر منڈل میں 26 کیس بک کئے اور 190 کیس درج کئے گئے۔ تو میرا بولنے کا مطلب یہ ہے کہ ضرور تلنگانہ بننے کے بعد اس بات کی پوری کوشش کی جارہی ہے کہ کسی جگہ پر ایسا نہ ہو کہ کسی کی جائیداد کوئی بیچ دے رہا ہے، یا کسی کی جائیداد پر پٹہ پاس بک بنا کر ڈبل ڈبل کوئی لون لے رہا ہے، اس کی روک تھام کے لئے حکومت بہت سنجیدہ ہے صاحب۔ اس کے لئے سب سے اہم بات یہ ہے کہ ہم نے website قائم کیا۔ یہ دیکھئے آپ 17 فبروری کو website میں جتنے تلنگانہ کے properties ہیں، اس میں پورا entry کیا گیا، اور اس کو Registration Office سے بھی ہم متعلق کئے۔ کوئی بھی آدمی website پر مار کر اپنی پوری زمین کے بارے میں معلوم کرسکتا۔ اگر لون دینا ہے تو بینک کا Manager بھی اس پر انکوائری کرسکتا کہ کوئی آدمی اگر ایک بار لون لینے کے بعد اس کے اکاؤنٹ میں جو بھی لون لے گا اس کی فوری entry ہو جائے گی، اس کی روک تھام کے لئے پوری پوری کوشش کی جارہی ہے۔ الطاف حیدر رضوی صاحب جو بات بتائے، ضرور اس کے بارے میں ہم انکوائری کریں گے۔ عہدیداروں کے بارے میں بہت سے کیس بک کئے۔ ایسی بات نہیں ہے کہ صرف پبلک کے اوپر کیس بک کئے، جہاں پر بھی کوئی مدد کرنے والے کا پتہ چلتا کہ کسی کا پٹہ پاس بک یا کسی کے document میں ہیرا پھیری کی گئی تو ضرور اس پر کیس بک کئے گئے۔ کئی MROs کو suspend کیا گیا، کئی RDOs کے اوپر کیس بک کئے گئے، مگر اس کے علاوہ بھی یہ website کا فبروری میں inauguration کیا گیا تو online میں آج ہر ایک کو Bank Officer بھی online پر چیک کرسکتا ہے۔ پٹہ پاس بک کی بھی ضرورت نہیں ہے کہ کوئی آدمی owner ہے یا نہیں، معلوم ہوسکتا ہے۔ اور آج فون نمبر بھی اس پر لکھنے کی بات کی جارہی ہے صاحب۔ اگر کہیں double document آئے گا تو فون کے ذریعہ owner کو inform کیا جائے گا کہ آپ کے document کی registry کی جارہی ہے۔ لوگ duplicate تیار کرتے، اس کے لئے حکومت بہت سنجیدہ ہے۔ بنڈلہ گوڑہ میں نوری شاہ صاحب کی اوقافی جائیداد کے بارے میں ہمارے رضوی صاحب نے بتایا، 55, 56 and 57 سروے نمبرس ہیں، فوری اس کے بارے میں انکوائری کی جائے گی۔ وقف کی زمین کے ہر انچ کی حفاظت کی جائے گی، ضرور اس پر انکوائری کرتے ہوئے

وہاں پر جو ایکشن لینا ہے،کلکٹر صاحب کو میں کل ہی خط لکھوں گا کہ اس زمین کے بارے میں پوری انکوائری کرتے ہوئے، اگر یہ وقف کی نکلے گی تو ضرور وقف بورڈ کے حوالے کی جائے گی۔اور tampering جو ہوا ہے، جو بھی لوگ اس میں ملوث ہیں، ان کے خلاف ایکشن لیا جائے گا۔

جناب پونگولیٹی سدھاکر ریڈی(Janab Ponguleti Sudhakar Reddy): ڈپٹی سی ایم صاحب! آپ آخری میں جواب دیجئے۔پہلے ہماری بات سنئے ۔آپ بول رہے ہیں کہ ہم کلکٹر سے انکوائری کروائے ۔کلکٹر کو رپورٹ کرنے والا کون ہے؟ MRO ہے،اس لئے میرا اپیل یہ ہے ،میرا مطالبہ یہ ہے کہ آپ ایک task force کو قائم کیجئے ۔اچانک ان لوگوں کو ایک shadow team کی طرح جانا چاہئے، random check کروائیے،پوری ریاست میں تب معلوم ہوتا کہ حقیقت کیا ہے۔اس لئے ٹاسک فورس کا قیام ضروری ہے آپ کے system میں،اور website کی بات ہے، جو گاؤوں میں ہیں، پہلے ان کو educate کروائیے،ان کو معلومات کروائیے کہ اصلی چیز کیا ہے، website کیسے استعمال کرنا ،یہ سب گرام سکریٹری اور ویلیج سکریٹری کو پہلے معلوم ہونا۔ویسا system بنوائیے، اس لئے میں یہ سوال پوچھ رہا ہوں، اس کا طریقہ بدل دیجئے۔جو system چلتے آ رہا ہے، اس کو اچھا کرنے کیلئے کوشش کیجئے،صرف بولنا کہ ہم یہ کوشش کررہے ہیں، وہ کوشش کررہے ہیں، صحیح نہیں ہے۔شاباش، اچھا کرے تو ہم اچھا بولیں گے۔بہت سارے اسکامس چل رہے ہیں، اس کے اوپر ایکشن لیجئے۔

جناب محمد محمود علی(Janab Md.Mahamood Ali): تلنگانہ بننے کے بعد اس میں کافی سدھار لانے کی کوشش کی جارہی ہے ۔آپ جیسا بتا رہے ہیں، ٹاسک فورس ضرور تشکیل دیں گے، اس سے کسانوں کو فائدہ ہوگا، اور ہم litigations کم سے کم کرنے کی کوشش کررہے ہیں۔ضرور گاؤں کے جو بھی آفیسر ہوگا، وہاں پر training classes جس کو آج کل تعلیم بول کر ایک بڑی عمارت میں قائم کیا گیا ،وہاں پر ہمارے جتنے عہدیدار ہیں نیچے کے لیول کے MRO, RDO and Village Officers کو training دی جارہی ہے،ضرور اس بارے میں ان کو training دی جائے گی۔

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏ సమస్యలనైతే లేవనెత్తారో అవి గ్రామాలలో ఉన్నాయి. గౌరవ సభ్యులు యాదవరెడ్డి గారు దానికి ప్రత్యక్ష నిదర్శనం. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏవైతే సిస్టమ్స్ ప్రజలను పట్టిపీడించాయో, ఇబ్బందుల పాలు చేశాయో వాటిని నేడు ఎలిమినేట్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు దీని మీద దృష్టి పెట్టారు. ఇంట్లో తండ్రి చనిపోతే ఆభూమి ఆటోమేటిక్‌గా పిల్లలకు రావాలి. కాని రావడం లేదు. దాని కోసం ఆరు నెలలు తిరగాలి, దాని కోసం డబ్బులు ఖర్చు పెట్టుకోవాలి. పదిహేను రోజుల్లో పిల్లలకి వచ్చేలా ఆలోచన చేస్తున్నాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఆటోమేటిక్‌గా రికార్డుల్లోకి పోతోంది, కానీ ఇక్కడ మాత్రం మళ్లీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ సిస్టంను ఎలిమినేట్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తికి ఆటోమేటిక్‌గా ఎంట్రీలు పాస్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. క్రింది స్థాయిలో పని చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు, లేదా రెవెన్యూ డిపార్టుమెంటు సపోర్టుతో బ్రోకరింగ్ చేసే వాళ్లు, ప్రత్యక్షంగా చేసే వాళ్లు , రెవెన్యూ డిపార్టుమెంటులో పని చేసి రిటైర్ అయిన వాళ్లు ఈ దందాలు చేస్తున్నారు. పాసుపుస్తకాలలో పేపర్లు చింపడం, ట్యాంపర్ చేయడం, ఒకరి పేరుకి బదులు మరొకరిని చేర్చడం .. ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. నూటికి నూరు శాతం దీన్ని ఎలిమినేట్ చేయవలసిన అవసరం ఉంది. పోలీసు స్టేషన్లలో ఈ భూములకు సంబంధించిన కేసులే సగం ఉన్నాయి. దీని విషయంలో తప్పకుండా ఒక నిర్ణయం తీసుకుంటాం.

రెవెన్యూపరంగా మొత్తం సమీక్షలు చేసుకొని ఎలిమినేట్ చేసే ప్రక్రియే గాకుండా పకడ్బందీగా సిస్టంను ఏర్పాటు చేస్తాం. దొంగ పాసుపుస్తకాలు పుట్టిస్తున్నారు. రుణమాఫీ సందర్భంలో ఫైనాన్స్ డిపార్టుమెంటు ద్వారా కొంత సర్వే చేయించాం. ఆ సర్వేలో తేలిందేమంటే ఏడు శాతం లోన్లు ఫేక్ పాసుపుస్తకాల మీదే ఉన్నాయనే విషయం తేలితే ఆశ్చర్యపోయాం. ఇంకా లోతుగా చేసి ఉంటే 12 నుంచి 15శాతం వరకు ఉంటాయేమోననే విషయం అర్థం అయింది. రూ.17వేల కోట్లలో 12శాతం అంటే దాదాపు రూ.2వేల కోట్లు .. రైతులకు చెందవలసిన రూ.2వేల కోట్లు బ్రోకర్ల పాలయ్యేదనే విషయం అర్థమైంది. డూప్లికేట్ పాసు పుస్తకాలు పుట్టిస్తున్నారు. భూమి ఒర్జినల్‌గా ఒకరి పేరు మీద ఉంటుంది, పాసు పుస్తకం మరొకరి పేరు మీద ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఈ విషయం మీద సమీక్ష పెట్టారు. మీరు పెద్ద ఎత్తున్న పడుతున్న ఆందోళనకి అర్థం చెప్పే పద్ధతిలో రెవెన్యూ వ్యవస్థ, రెవెన్యూ రికార్డులు ఇకముందు ఉండబోతున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ విషయంలో హోం మినిస్టర్, రెవెన్యూ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్ కోఆర్డినేట్ చేసుకొని చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

చార్మినార్ దగ్గర బ్రిటిష్ కాలం నాటి స్టాంపులు కూడా దొరుతున్నాయి. నకిలీ స్టాంపులను తయారు చేస్తున్నారు. ఆ ఒక్క చోటే కాదు ఇతర చోట్ల కూడా ఈ నకిలీ స్టాంపులు దొరుకుతున్నాయి. విజిలెన్స్ పెట్టండి. కొన్ని అడ్డాలున్నాయి. వాటి మీద విజిలెన్స్ పెడితే కొంత ఉపయోగకరంగా ఉంటుందని నా విజ్ఞప్తి.

### పొరుగు సేవల ఉద్యోగుల వేతనాల పెంపు

ప్రశ్న నెం. 1163(58)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, డి.రాజేశ్వరరావు, ఎమ్మెల్సీలు :– గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళికశాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వివిధ శాఖలలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, లబ్ధి పొందనున్న సదరు ఉద్యోగుల కేటగిరి వారీ వివరాలు ఏమిటి? ఖజానాపై పడే ఆర్థికభారం ఎంత?

ఆర్థిక, ప్రణాళిక శాఖామంత్రి (శ్రీ ఈటల రాజేందర్):– అ) ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి పారితోషికాన్ని పెంచుతూ ప్రభుత్వం 19.2.2016 తేదీ గల ఆర్థిక(హెచ్ఆర్ఎం–1) శాఖ, జీ.ఓ.యం.యస్. నెం.14 ద్వారా ఉత్తరువులు జారీ చేసింది.

ఆ) లబ్ధి పొందిన కేటగిరీల వివరాలు గల 19.2.2016 తేదీ గల ఆర్థిక (హెచ్ఆర్యం–1) శాఖ, జీ.ఓ.యం.యస్. నెం.14 ప్రతిని సభా సమక్షంలో ఉంచడమైంది. పారితోషికం పెంచడం వల్ల రాష్ట్ర ఖజానాపై సంవత్సరానికి రూ.310కోట్ల అదనపు భారం పడుతుందని అంచనా వేయడమయింది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శాలరీస్ పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, అలాగే గౌరవ ఆర్థిక శాఖామాత్యులకు మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో తొమ్మిది మంది రిపోర్టర్స్ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. గత ఏడెనిమిది సంవత్సరాల నుంచి మన అసెంబ్లీకి, కౌన్సిల్‌కి వాళ్లు సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లకి నెలకి కేవలం రూ.18వేలు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. వాళ్లు ఈరోజు గజిటెడ్ ఆఫీసర్ స్థాయిలో అసెంబ్లీ మరియు కౌన్సిల్‌కి సేవలందిస్తున్నారు. అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న రిపోర్టర్స్ కేవలం తొమ్మిది మంది మాత్రమే ఉన్నారు కాబట్టి ఆ తొమ్మిది మందికి నెలకు కనీసం రూ.40వేల చొప్పున ఇవ్వాలని తమరి ద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

11.30 ఉ. శ్రీ నారదాసు లక్ష్మణ రావు : అధ్యక్షా, కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగస్తులందరికీ గణనీయంగా జీతాలు పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు ఆర్థికమంత్రివర్యులను అభినందిస్తున్నాను.

గతంలో అనేక ఖాళీలున్నప్పటికీ వాటిని రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయక కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ అనేటువంటి బానిస పద్ధతిని ప్రవేశపెట్టి వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తే కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెంచడం జరుగుతుందనే విషయం చెప్పడం జరిగింది.

తెలంగాణ ఉద్యమం రావడానికి ప్రధాన కారణాలల్లో నిరుద్యోగ సమస్య కూడా ఒక ప్రధానమైన సమస్య. తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ రెండు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెంచడమనేది ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామనేదానికి నిదర్శనం.

దీనికి తోడుగా sanctioned posts లల్లో పని చేస్తున్న వారినే regularize చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కాంట్రాక్టు పద్ధతిలో 632మంది Non-sanctioned posts లల్లో పని చేస్తున్న వారు ఉన్నారు. ఈ 632మంది కూడా గతంలో sanctioned posts లల్లో పని

చేసిన వారే. వివిధ కారణాలతో వీరంతా కూడా Non-sanctioned posts లలోకి ట్రాన్స్‌ఫర్ కావడం జరిగింది. అందులో పనిచేస్తున్న కొంతమందికి 10, 12 సంవత్సరాల సర్వీసు కూడా ఉంది. ఒకప్పుడు sanctioned posts లల్లో అపాయింట్ చేయబడి, వివిధ కారణాలతో ఇప్పుడు Non-sanctioned posts లల్లో పని చేస్తున్నటువంటి 632మందిని కూడా కాంట్రాక్టు వారి లాగానే గుర్తించి రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది.

గతంలో 742మంది జూనియర్ లెక్చరర్స్‌ని regular posts లల్లో అపాయింట్ చేయడం కోసం finance department approval కూడా తీసుకోవడం జరిగింది. ఈ 742మందిని రెగ్యులరైజ్ చేయడానికి ఏదైతే finance department approval అయిందో, దీనిని ఆధారం చేసుకొని ఒక జీఓను విడుదల చేసి ఈ 632మందిని కూడా రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్రంలో వారందరిని రెగ్యులరైజ్ చేసినటువంటి ఫలితం దక్కుతుంది. అందుకని ఈ 632మందిని కూడా రెగ్యులరైజ్ చేయడానికి ఈ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

SRI ETALA RAJENDER : Sir, This question pertains to outsourcing employees. ఇందులో కాంట్రాక్టు విషయం లేదు. గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు ఇక్కడ పని చేస్తున్నటువంటి 9మంది రిపోర్టర్లకు కనీసం రూ.40వేలకు పెంచాలని కోరడం జరిగింది. వారికి కూడా అవుట్ సోర్సింగ్ వారికి పెంచినటువంటి 50శాతం వర్తిస్తుంది. పేరా నెంబర్ 3లో ఉన్నది ఒకసారి చెక్ చేసుకోవడానికి ప్రయత్నం చేయండి.

మొదటి క్యాటగిరీలో 15 రకాల సర్వీసులలో పని చేస్తున్నటువంటి office subordinate నుండి మొదలుకొని lift operator వరకు ఉన్నటువంటి వారి జీతాలు రూ.6,700/- నుండి రూ.7,700/- ఉండేది. ఇన్ని రకాల క్యాటగిరీలు వద్దని వారందరిని ఒకే క్యాటగిరిగా చేసి వారికి రూ.12,000/-లుగా పెంచడం జరిగింది. వీరికి కనీసం 56శాతం నుండి 79శాతం వరకు పెంచడం జరిగింది.

రెండవ క్యాటగిరీలో డ్రైవర్ నుండి మొదలుకొని మేనేజర్ స్థాయి వరకు దాదాపు 15 రకాల సర్వీసుల్లో పని చేస్తున్నటువంటి వారికి గతంలో రూ.8,000/- నుండి రూ.10,000/- ఇవ్వడం జరిగేది. వీరికి కనీసం 50 శాతం నుండి గరిష్టంగా 87.5శాతం వరకు పెంచుకొని వారికి రూ.15,000/-లుగా నిర్ణయించడం జరిగింది.

మూడవ రకం క్యాటగిరీలో 11 రకాల సర్వీసులున్నాయి. దీంట్లో రూ.10,900/- నుండి రూ.13,700/-లుగా ఇవ్వడం జరిగింది. వీరికి కనీసం 28శాతం నుండి గరిష్టంగా 66.55శాతం వరకు ఇవ్వాలని రూ.17,500/-లుగా నిర్ణయించడం జరిగింది.

అంతే కాకుండా ఈ అవుట్ సోర్సింగ్‌లో దాదాపు 50వేల మందికి లబ్ధి చేకూరింది. దాంతో రూ.300కోట్ల పైచిలుకు ఆర్థిక శాఖ మీద భారం పడుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలు వాయిదా వేయడమైనది.

MR CHAIRMAN: Now, item No. II of the Agenda.

## II. **CONDOLENCE MOTIONS:**

1. "That this House places on record its deep sense of sorrow at the demise of **Sri V. Rama Rao,** former Member of Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

2. "That this House places on record its deep sense of sorrow at the demise of **Sri Samineni Himavantha Rao,** former Member of Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

శ్రీ ఫారూక్ హుస్సేన్ (మైకు లేకుండా) : అధ్యక్షా, శ్రీ సుల్తాన్ అహ్మద్ గారి సంతాప ప్రతిపాదన కూడా పెడితే బాగుండేది.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన వివరాలు వ్రాసి పంపండి, తరవాత తీసుకుందాం.

**సంతాప ప్రతిపాదనలు**

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ వి.రామారావు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ వి. రామారావు గారు 1935, డిసెంబర్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లా, జుజ్జవరం గ్రామము నందు జన్మించారు.

వీరు 1966-1984 సంవత్సరాల మధ్యకాలంలో శాసన పరిషత్తుకు హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి నాలుగు పర్యాయాలు ఎన్నికయ్యారు.

శ్రీ రామారావు గారు 2002 నుండి 2007వ సంవత్సరం వరకు సిక్కిం రాష్ట్ర గవర్నరుగా కూడా తన సేవలందించారు.

వీరు 2016వ సంవత్సరం, జనవరి 17వ తేదీన మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సామినేని హిమవంతరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ సామినేని హిమవంతరావు గారు 1939, నవంబర్ 27వ తేదీన ఖమ్మం జిల్లా, మేడిపల్లి గ్రామంలో జన్మించారు. వీరు 1978-1984 కాలంలో తూర్పు తెలంగాణ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసన పరిషత్తు సభ్యులుగా పని చేశారు. 1984లో ఫ్లోర్ లీడరుగా కూడా పని చేశారు.

వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. 1971లో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్‌ను స్థాపించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు విశేష కృషి చేశారు. ఆయన చేపట్టిన సేంద్రీయ వ్యవసాయానికి గాను 2015 సంవత్సరంలో "రైతు నేస్తం" అనే పురస్కారాన్ని భారత ప్రభుత్వంచే అందుకున్నారు.

వీరు 2016వ సంవత్సరం, ఫిబ్రవరి 13వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరేందుకు గాను రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

(Then the House observed two minutes' silence in memory of the two departed souls)

MR. CHAIRMAN: Now, there is Tea-break for ten minutes.

(The House then adjourned for tea-break at 11.41 a.m.)

**(After Tea Break, the House Re-assembled at 12.08 p.m. with the Hon'ble Deputy Chairman in the Chair.)**

**III. రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి పరిస్థితులపై స్వల్పకాలిక చర్చ**

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులపై స్వల్పకాలిక చర్చ.

SRI MOHAMMED MAMOOD ALI: Mr. Chairman, Sir,

**STATEMENT ON SHORT DISCUSSION IN THE TELANGANA LEGISLATIVE COUNCIL ON "DROUGHT SITUATION IN THE STATE" BY SRI MOHAMMED MAHMOOD ALI, DEPUTY CHIEF MINISTER, REVENUE, RELIEF & REHABILITATION, ULC, STAMPS & REGISTRATION**

**ANNUAL NORMAL RAINFALL**

- Telangana State receives an annual normal rainfall of 905.4 mm, of which 714 mm (79%) is received from South-West Monsoon (June-September followed by 129 mm (14%) received from North-East Monsoon (October-December) and remaining 61.4 mm (7%) is received during the Winter and Summer months.

- The State receives major share of rainfall during South-West Monsoon (Kharif) season. which begins in the first week of June and continues till the end of September. All major rainfed crops in the State are cultivated during this season.

**RAINFALL DURING SOUTH-WEST MONSOON (2015)**

- As per revised forecast of IMD issued in June, 2015, season rainfall is likely to be 92% +/- 8% of LPA over South Peninsula. Onset of monsoon in Telangana commenced on 13.6.2015.

- The State has received an average rainfall of 610.8 mm from 01.06.2015 to 30.09.2015 as against the normal rainfall of 714 mm with a deviation of (-) 14%. Highest deficient rainfall recorded in Nizamabad with a deviation of (-) 45% followed by Medak (-)35%, Ranga Reddy (-)27% and Mahabubnagar (-)25% .

- Out of total 459 Mandals, normal Rainfall was received in 194 mandals and 48 mandals received excess Rainfall. Scanty (- 99% to -60%) rainfall was received in 9 mandals, and 208 mandals received deficient (-59% to -20%) rainfall.

**SOUTH-WEST MONSOON COMMITTEE**

- In order to monitor the rainfall situation in the State during South-West Monsoon, Government constituted South-west Monsoon Committee with members from department of Agriculture, Irrigation, Planning, IMD etc., The Committee met regularly, once a fortnight and suggested preparation of Contingency Plans for Agriculture, for supply of drinking water in rural and urban areas, supply of fodder & drinking water to cattle.

- Accordingly all Departments were advised to prepare contingency plan for various rainfall situations and take up various measures to implement the Contingency Plans.

## DROUGHT DECLARATION NORMS

- For Declaration of drought Government takes into account various issues which includes the following: Rainfall, Dry Spells, Crop area, Crop yield, Vegetative growth, water availability in irrigation sources, reports of various agencies like Agriculture department, Irrigation department, Planning department, District Collector, and also inputs from State Agriculture University, Mahanolobis Crop Forecasting Centre of Government of India, Ground Water Department, apart from field report given by District Collector.

## DROUGHT DECLARATION

- Government constituted a Committee with officers from Finance Department, Planning Department, Agriculture & Cooperation Department, National Remote Sensing Centre, Indian Meteorological Department, Agro Climate Research Centre of Prof.Jayashanker State Agriculture University, Telangana State Development Planning Society etc.
- Due to deficit Rainfall in the State during South West Monsoon 2015 Collectors were requested to send Mandal wise Seasonal Conditions report. After detailed examination of the proposals received from Collectors and reports from various agencies, Government declared 231 mandals as drought affected.

| Sl.No | District | No. of Declared Drought Mandals |
|---|---|---|
| 1 | Mahabubnagar | 64 |
| 2 | Medak | 46 |
| 3 | Nizamabad | 36 |
| 4 | Ranga Reddy | 33 |
| 5 | Nalgonda | 22 |
| 6 | Karimnagar | 19 |
| 7 | Warangal | 11 |
| 8 | Adilabad | 0 |
| 9 | Khammam | 0 |
| | TOTAL | 231 |

## RELIEF ACTIVITIES TO BE UNDERTAKEN

- As soon as drought is declared following relief measures have to be undertaken.
  - i. Supply of drinking water in Rural and Urban areas in Drought affected mandals.
  - ii. 50 days additional wage employment in drought affected mandals.
  - iii. Ensuring fodder and drinking water to cattle.
  - iv. Release of input subsidy to the affected farmers.

## LIEF ACTIVITIES UNDERTAKEN

- To ensure supply of drinking water in rural areas in January itself crash program was conducted for 45 days to inspect and check every drinking water source and system and also hand pumps. Monitoring cells were opened at State and District level, and special drive was taken up to complete ongoing schemes.

### Release of Funds towards supply of Drinking Water

- **Supply of Drinking Water in Rural Areas** - Anticipating drinking water problem in rural areas Government released Rs.40.57 cr from SDRF in March, 2015 itself and subsequently Government released Rs.22.50 cr to Collectors for repairs of borewells, hiring of sources, transportation through tankers, deepening/flushing of borewells etc.

| Sl.No | Name of the District | Amount (Rs. in crores) |
|---|---|---|
| 1 | Warangal | 10.98 |
| 2 | Adilabad | 8.95 |
| 3 | Ranga Reddy | 8.56 |
| 4 | Karimnagar | 8.42 |
| 5 | Mahabubnagar | 8.40 |
| 6 | Medak | 6.74 |
| 7 | Nalgonda | 6.25 |
| 8 | Nizamabad | 3.25 |
| 9 | Khammam | 1.52 |
| Total | | 63.07 |

- After declaration of drought mandals Government released Rs.55.00 cr from SDRF towards supply of drinking water in the rural areas of the 231 mandals declared as drought affected in 7 districts.

| S.No. | Name of the District | Amount (Rs.in Crores) |
|---|---|---|
| 1 | Mahaboobnagar | 15.70 |
| 2 | Medak | 10.82 |
| 3 | Nizamabad | 8.47 |
| 4 | Ranga Reddy | 7.77 |
| 5 | Nalgonda | 5.18 |
| 6 | Karimnagar | 4.47 |
| 7 | Warangal | 2.59 |
| | TOTAL | 55.00 |

- **Water Supply in Urban Areas -** Just before summer season, Government released Rs.20.00 cr to mitigate the drinking water problems in ULBs in 9 districts in April, 2015 and again in June, 2015 Rs.16.38 cr was released to 67 ULBs in 9 districts in the State for repairs of borewells, hiring of sources, transportation through tankers, deepening/flushing of borewells etc.

| Sl.No | Name of the District | Amount Rs. In crores |
|---|---|---|
| 1 | KARIMNAGAR | 6.10 |
| 2 | MAHABUBNAGAR | 6.01 |
| 3 | NALGONDA | 5.44 |
| 4 | MEDAK | 4.11 |
| 5 | RANGAREDDY | 3.33 |
| 6 | ADILABAD | 3.22 |
| 7 | WARANGAL | 3.11 |
| 8 | KHAMMAM | 2.84 |
| 9 | NIZAMABAD | 2.22 |
| TOTAL | | 36.38 |

- **HMWS&SB -** In order to ensure drinking water supply in Hyderabad Government released Rs.40.00 cr to HMWS&SB to implement its Contingency Plan.

### ii) MGNREGS (WAGE EMPLOYMENT)

- Under MGNREGS Priority given to drought works, soil and moisture conservation works, restoration of micro and minor irrigation works, renovation of canals and drains, water harvesting works, Land development and afforestation.
- Additional 50 days of wage employment is being provided in the drought Mandals, 6.6 lakh wage seekers are reporting for works in the 231 drought Mandals.
- Average wage rate is Rs.128 per day
- The Government have requested GoI to provide 100 days extra work.

### iii) ANIMAL HUSBANDRY

- To ensure supply of fodder to cattle by cultivation of perennial Fodder crops, so far 6912 farmers have been supported to grow perennial fodder in drought mandals.
- 1800 mts of High yielding Fodder seed on 75% subsidy was supplied to 360000 farmers for cultivation of fodder with the available moisture for which Rs.32.28 crores provided.
- 90,000 acres of land has been brought under fodder cultivation to produce 3.6 lakhs mts of fodder.
- In order to avoid wastage of fodder supply of Chaff Cutters on 50% subsidy was undertaken. So far 2140 chaff cutters supplied with an outlay of Rs.2.56 crores.
- To provide drinking water for Live stock 7020 water troughs are available in villages which are maintained by Local Bodies/Rural Water Supply department.

### iv) AGRICULTURE AND HORTICULTURE

- Department of Agriculture prepared district-wise, crop-wise contingency Plans for different rainfall situation in Kharif, 2015. Sufficient quantities of seed and fertilizers were positioned in advance.
- In the Mana Telangana Mana Vyavasayam programme campaign held in every Gram Panchayat in the State, farmers were educated on importance of cultivation of Irrigated DM crops (such as Maize, Greengram) and also to grow short duration crops and alternate varieties in the Kharif Season.
- The Agriculture Department and the District Collectors of Mahabubnagar, Medak, Nizamabad, Ranga Reddy, Nalgonda, Karimnagar and Warangal were requested to conduct enumeration of the Agriculture Crop damages in the affected mandals for release of input subsidy to farmers whose crops damaged 33% and above in the Kharif, 2015.
- In Horticulture Department MI systems like Drip Irrigation and Sprinklers were supplied in 27944 ha to the farmers on subsidy as per category with 75% for Sprinkler and 80/90/100 % for Drip. Mulching sheet was provided to the horticulture farmers for 310 ha with 50% subsidy to retain the moisture levels and for better yields. Hybrid Vegetable Seed distributed for 19906 ha on 50% subsidy to farmers.
- Input subsidy to the affected farmers (21.78 lakhs) will be released very soon and certainly before the ensuing KHARIF.

### SUBMISSION OF MEMORANDUM TO GOI

- A Memorandum on Drought in Telangana was submitted to Government of India in December, 2015 with request for financial assistance of Rs.3064.75 crores, towards drought relief measures such as input subsidy, supply of Drinking water, fodder and fodder seed in the affected mandals as follows:-

| Sl.No | Department/Item | Funds required as per SDRF Norms (Rs in lakhs) |
|---|---|---|
| 1 | Agriculture | 86300.13 |
| 2 | Horticulture | 965.00 |
| 3 | Animal Husbandry | 7590.00 |
| 4 | Fisheries | 28516.70 |
| 5 | Rural Water Supply & Sanitation | 55529.00 |
| 6 | Urban Water Supply- ULBs | 8625.00 |
| 7 | HMWS&SB | 8930.00 |
| 8 | Relief Employment | 36900.00 |
| 9 | Gratuitous Relief | 73119.83 |
| | Total requirement | 306475.66 |
| | Rs. In Crores | 3064.75 |

- Government also requested the Government of India to release an amount of Rs.1000 crores as an advance release to take up drought mitigation activities urgently with request to depute Inter-Ministerial Central Team (IMCT) to the State.

**VISIT OF INTER-MINISTERIAL CENTRAL TEAM**

- The Government of India sent an Inter-Ministerial Central Team (IMCT) of 9-Members from Departments of Agriculture, Finance, Drinking Water, Niti Ayog etc., to the State for on-the-spot assessment of situation in the affected areas. The IMCT visited the Drought affected Districts in the State from 6th to 8th December, 2015.

**ASSISTANCE FROM GOI**

- Government of India informed that the High Level Committee approved an assistance of Rs.791.21 cr from NDRF to the State towards Drought relief activities. Details of item-wise as follows:-

| | |
|---|---|
| Agriculture Input Subsidy | - Rs.702.71 cr |
| Supply of Drinking Water | |
| Rural | - Rs.72.86 cr |
| Urban | - Rs.9.21 cr |
| HMWS&SB | - Rs.6.43 cr |

- Out of the above approved amount Government of India released only Rs.56.30 crores and the balance amount is yet to be released.

**12.10 మ.** శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్: అధ్యక్షా, మీ ద్వారా ఉప ముఖ్యమంత్రి గారు(రెవెన్యూ) ఇప్పుడే మాకు స్టేట్‌మెంట్ పంపడం జరిగింది. ఈ కాగితాలు కొంత ముందుగా పంపి ఉంటే మేము స్టడీ చేసి ఉండేవాళ్లం. అయినా ఫరవాలేదు.

మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 459 మండలాలు ఉన్నాయి. అర్బన్ మండలాలను తీసివేస్తే, మనకు 438 రూరల్ మండలాలు ఉన్నాయి. మీరు నిజామాబాద్ జిల్లాలో 36కి, 36 మండలాలను మొత్తం కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. అలాగే కరీంనగర్ జిల్లాలో 57 మండలాలు ఉంటే 19 మండలాలను, మెదక్ జిల్లాలో ఉన్న మొత్తం 46 మండలాలను , వరంగల్ జిల్లాలో 51 ఉంటే 11 మండలాలను, నల్గొండలో 59కి 22 రెండు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో కరువు మండలాలు లేవని, మహబూబ్ నగర్‌లో మొత్తం 64కి 64 మండలాలను కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేసారు. అంటే, నిజామాబాద్, మెదక్ మరియు మహబూబ్‌నగర్ ఈ మూడు జిల్లాలను మాత్రం నూటికి నూరు శాతం కరువు ప్రాంతంగా ప్రకటించారు. మిగతా జిల్లాలను పాక్షికంగా కరువు ప్రాంతాలుగా గుర్తించారు. నేను అడుగుతున్నాను కలెక్టర్లు ఇచ్చిన రిపోర్టు మరియు Drought Manual ప్రకారంగా ఈ మండలాలను గుర్తించడం జరిగిందని చెబుతున్నారు. ఉదాహరణగా చెప్పాలంటే కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గారు out of 57, 40 మండలాల్లో కరువు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చినట్లు మాకు సమాచారం ఉంది. వారు 40 మండలాలు అని చెప్పిన తరువాత, మీరు మాత్రం 19 మండలాలనే డిక్లేర్ చేసినారు. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు.

2014-15లో కూడా మన దగ్గర భయంకరమైన కరువు ఏర్పడింది. అప్పుడు కరువు మండలాలను మీరు ఎందుకు ప్రకటించలేక పోయారో నాకు అర్థం కావడం లేదు. కరువు అని చెబితే కేంద్రం నుండి, బ్యాంకుల నుండి మనకు సహాయం అందుతుంది. రుణాలు మాఫీ అవుతాయి, input subsidy వస్తుంది. రుణాలు reschedule కూడా అవుతాయి. ఇన్ని రకాలుగా వ్యవసాయానికి లాభం జరిగే అవకాశం ఉన్నప్పుడు మీరు 2014-15లో కరువు ఎందుకు ప్రకటించలేదు?

మళ్లీ ఇప్పుడు 2015-16లో కూడా, నాగార్జున సాగర్ డ్యామ్ వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా ఖరీఫ్, రబీ రెండు పంటలు ఎండిపోయాయి. ఇది రాష్ట్ర చరిత్రలో మొదటిసారి. నాగార్జున సాగర్ ఆయకట్టుకి మనం రెండు పంటలకు నీళ్లు ఇవ్వలేకపోయాము.

తాగు నీటికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. అలాగే మా నిజాం సాగర్ విషయంలో కూడా, మన వ్యవసాయ శాఖ మంత్రిగారి పొలాలకి బాన్సువాడ నుంచి నీళ్లు అందుతాయి. శ్రీశైలం వంటి డ్యామ్స్ కూడా ఎండిపోయాయి. సింగూర్ డ్యామ్ ప్రాంతంలో పిల్లలు క్రికెట్ ఆడుకుంటున్నారు. అంటే నీరు డెడ్ స్టోరేజి దశ కూడా దాటిపోయింది. ఇటువంటి పరిస్థితులలో మీరు మొత్తం 438 మండలాలను డిక్లేర్ చేసి ఉంటే, మనకు కేంద్రం నుండి మరింత ఎక్కువ సహాయం అందడానికి అవకాశం ఉండేది. కాని మీరు 238 మండలాలకు రూ.2,500 కోట్లు అడిగినారు. అందుకు కేంద్రం రూ.791 కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. దానిలో ఎక్కువ భాగం వ్యవసాయానికి, తాగునీటికి అని చెప్పినారు. పోయిన సంవత్సరం మీరు నష్టం చేసారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు, మీ మంత్రిమండలి ఒక తీర్మానం చేసి ఉంటే, అయిపోయి ఉండేది. మీ పొరపాటు వల్ల, మీ నెగ్లిజెన్సీ వలన, మీకు పరిపాలన అనుభవం లేనందువల్ల గత సంవత్సరం పూర్తిగా నష్టపోయినాము. ఈ సంవత్సరం ఎక్కడ చూడండి, ఏ మండల్‌లో కూడా నీళ్లు లేవు. వరి పంట 34%కి పడిపోయింది. రబీ పంట 49% కంటే ఎక్కువ రాలేదు. రబీలో 51% deficit. Maize, cotton, ఇలా ఏ పంట చూసినా తక్కువ ఉంది. ఇలాంటి సమయంలో మీరు 444 మండలాలు డిక్లేర్ చేస్తే ఏమవుతుంది? ఇప్పటికైనా మించిపోయింది లేదు. కలెక్టర్లనుండి మళ్లీ రిపోర్టులు తెప్పించి, మళ్లీ రివ్యూ చెయ్యండి. మొత్తం 438 రూరల్ మండలాలను పూర్తిగా కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేసి, కేంద్ర కరువు బృందాన్ని రాష్ట్రానికి తిరిగి పిలిపించి, రీ సర్వే చేయించండి.

కేంద్రం రూ.791 కోట్ల సహాయం ప్రకటించినా, రిలీజ్ చేసింది మాత్రం రూ.56 కోట్లు మాత్రమే. ఇది చాలా తక్కువ. అదే మహారాష్ట్రలో నాలుగైదు వేల కోట్ల రూపాయల సహాయం వారికి అందింది. అక్కడ కరువు ఎక్కువగా ఉందంటున్నారు. ఎంత వాస్తవమో తెలియదు. కరువు మీద రాజకీయం చేయకుండా, మేము కూడా మీతో కలిసి వస్తాము. ఇప్పుడు పార్లమెంట్ సెషన్స్ కూడా జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. అందరం కలిసి వెళదాం. కేంద్రంపై ఒత్తిడి తీసుకువద్దాం. మన రామచంద్రరావుగారు కూడా మనతో వస్తారు. ప్రధాన మంత్రిగారిని, సంబంధిత శాఖ అధికారులను కలుద్దాం. మన రాష్ట్రంలో భయంకరమైన కరువు ఉంది. దాదాపు రెండు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాగు నీరు లేదు. పశువులకు గ్రాసం లేదు. పశువులకు మేత దొరకడం కూడా కష్టమవుతున్నదని పేపర్లలో చూస్తున్నాను. ఇటువంటి పరిస్థితి మా చిన్నతనంలో

ارے بھائی! گھاس لانے کے لئے فلاں ریاست کو جا کر لا رہے ہیں بھائی، مدھیا پردیش یا چھتیس گڑھ۔

ఈ రోజు కూడా మళ్లీ అదే పరిస్థితి ఉంది. ముప్పై సంవత్సరాల తరువాత అలాంటి కరువు గురించి వింటున్నాము. కాబట్టి దయచేసి ధనిక రాష్ట్రం అనే ఇగోకి పోకుండా,

ہم پیسے والوں کی ریاست ہے بول کر آپ لوگ کیوں شرمندہ ہو رہے ہیں نہیں معلوم! یہاں سوکھا ہے، Lake View Guest House میں یہ لوگ ملے تو Central Drought Committee کو ہم بھی وہاں جا کر representation دے۔ انہوں نے کہا۔۔۔

స్టేట్ గవర్నమెంట్ రూ.2500 కోట్లు మాత్రమే అంచనా వేసింది. కాని నాకు తెలిసినంత వరకు మీ ప్రభుత్వం రూ.5,000 కోట్లు అడగవలసి ఉంది. చాలా తక్కువ మొత్తం అడిగింది అని కరువు బృందంలో వచ్చిన ఒక అధికారి మాతో చెప్పడం జరిగింది. ఆ విషయం ఇంతకు ముందొకసారి మీ దృష్టికి తీసుకువచ్చాము. కరువుకి డబ్బు అడగడానికి కూడా ఎందుకు సిగ్గుపడుతున్నారు?

آپ اپنے کو کیوں شرمندہ کر رہے ہیں، کیوں شرم آ رہی ہے آپ کو؟، جہاں سوکھا پڑا ہے، سوکھے کے لئے پیسے مانگنے کے لئے۔۔۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): شبیر بھائی، already Central Government سے 3,064 crores ڈیمانڈ میں، اور ہمارے 3,064 crores کے بارے میں ہم نے آپ کو خط بھی لکھا اور دوبارہ میں اور ہمارے Agriculture Minister صاحب دہلی جا کر بہت ڈیمانڈ کر کے آئے، وہ لوگ 791 crores منظور کئے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): جو آپ کی First Preliminary Report ہے، اس کے اندر 2060 crores کی State Government نے کیا، یہ صحیح ہے یا نہیں؟ مجھے جو بولا جا رہا ہے، وہ اب مجھے نہیں معلوم، آپ change کے revise کر کے دے، وہ ہم کو نہیں معلوم ہے۔ ہم کو اتنا ہی معلوم ہے کہ جو ہم بتانا چاہ رہے ہیں کہ 4,000 crore کا دے آپ تھوڑا تھوڑا بول رہے ہیں، ریاستی حکومت بہت کم دی۔

రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయం గురించి తక్కువ అంచనా వేసింది. భయంకరమైన కరువు ఉన్నప్పటికీ అర్థం చేసుకోవడం లేదు. రూ.5,000 కోట్లు అడగండి అంటే, మేము అప్పటికప్పుడు సెంట్రల్ టీమ్‌కు రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది.

దయచేసి ఇప్పటికైనా 438 రూరల్ మండలాలను మీరు కరువుగా ప్రకటించండి. అలాగే కేంద్రం నుండి ఎక్కువ నిధులు తీసుకువచ్చే ప్రయత్నం కూడా చెయ్యండి. ఇందుకోసం మా సహాయం, సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఇక్కడ నో రాజకీయం. కరువు పరిస్థితుల్లో అందరం ఒకటే.

మెయిన్ అపోజిషన్ పార్టీగా ఉన్నాము. మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాము. కేంద్రంలో ఉన్న మా పార్టీ పెద్దలకు కూడా చెబుతాము. ఒక డెలిగేషన్ వస్తుంది. లోక్‌సభ ఫ్లోర్ లీడర్ గాని, రాజ్యసభ ఎల్.ఓ.పి. గులాంనబీ ఆజాద్‌గారు గాని మనతో రావడానికి తయారుగా ఉన్నారు.

తాగునీటి కొరకు మీరు డబ్బులు కేటాయించినారు. కాని చాలా తక్కువ మొత్తం. ఇది ఏ మాత్రము సరిపోదు. పశువుల గ్రాసం కొరకు డబ్బులు కేటాయించలేదు. తాగునీటికి బోర్లు వద్దంటున్నారు. బోర్లు వేస్తే కేసులు పెడుతున్నారు. ఉన్న బోర్లకు ఫ్లషింగ్ చేసుకోమంటున్నారు. లేదంటే కిరాయికి తీసుకోమంటున్నారు. అలా కిరాయికి ఇవ్వడానికి, వాళ్లు వ్యవసాయం చేసుకుంటున్నందున, ఒప్పుకోవడం లేదు. మా నియోజకవర్గంలోనే ఇప్పటికి మూడు,నాలుగు కేసులైనాయి. రైతులను మీరు చాలా ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఇప్పటికైనా బోరు అవసరమున్న చోట కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వండి. తాగునీటికి డబ్బులు కేటాయించడానికి కలెక్టర్లకు ప్రత్యేక అనుమతులు ఇవ్వండి. బోర్లు వేసుకునే వారికి తాత్కాలిక అనుమతులు ఇవ్వండి. సీజ్ చేయడం ఆపండి.

وہ بھی سوکھا پڑ رہا ہے تو وہاں پر کیا لائحہ عمل اپنانا ہے، اس کے لئے آپ State level specific guidelines میں direction دیں۔ پینے کے پانی کا مسئلہ کیسے حل کریں گے؟ کسانوں کو کیا امداد کریں گے؟ جانوروں کے لئے گھاس ہو یا چارہ ہو، اس کے لئے کیا arrangement کریں گے؟ اس کے ساتھ ساتھ bankers کا جو رویہ ہے وہ بہت خطرناک ہے وہ بہت negative ہے وہ bankers کو کیسے manage کریں گے، input subsidy کیسے دلائیں گے اور loans کو reschedule کیسے کریں گے، یہ clarity حکومت کے پاس نہیں ہے۔ پچھلے کی حکومت نے سب سے بڑی غلطی کی۔ 2014-15 میں drought declare نہیں کیا، اب draught declare کر رہے ہیں تو 50% کی کے 231 منڈلس کے لئے کئے۔ کیا پوری ریاست declare کر رہے ہیں یا تمام ہم بول رہے ہیں تو agriculture emergency کو declare کرو۔ Agriculture emergency declare کرنے سے یہ ہوگا کہ آپ کے سب محکمے ایک ایک ضلع کو یہاں کے senior IPS Officers کو other Departments کو اضلاع میں depute کرو۔ وہ ضلع کے آفیسر کو یہاں کے Principal Secretary رینک کے آفیسر کو اضلاع میں depute کرو۔ وہ ضلع سے سب محکموں کے Principal Secretaries کلکٹر کے ساتھ review کریں گے کہ کہاں پر agriculture کا problem ہے، وہ لوگ زیادہ کرکے day to day کرے special cells کا وہاں پر helpline phones کا تاکہ وہاں کے لوگوں کو آپ کے ساتھ بنے رہنے کا کام ہو سکے اور جب تک وہاں پر agriculture emergency declare نہیں کریں گے، اس کے اوپر concentrate نہیں ہوتا۔ agriculture emergency کا مطلب یہ ہے، یہ پورے تین مہینہ مارچ سے جولائی تک بارش نہیں ہوتی۔ جولائی کے بعد 15 اگست تک آپ کو لوگوں کو سنبھالنا ہے۔ یہ چار مہینے خطرناک خشک سالی ہے عوام کو سنبھالنا ہے، اور ان کو راحت دینا ہے۔ اس کیلئے میرا آپ سے یہ مطالبہ ہے کہ حکومت فوری ہر ضلع میں Special Principal Secretary رینک کا افسر کو Nodal Officer کی طرح ان لوگوں کو وہاں پر لگائیے۔ دوسری چیز agricultural emergency declare کرکے Government machinery چار مہینے اسی کام پر زیادہ لگائیے۔ سی ایم صاحب نے اعلان کیا کہ میں draught areas میں بس یاترا کر جا رہا ہوں، بہت خوشی کی بات ہے۔ جہاں جہاں areas ہیں سی ایم صاحب کے پاس Special Development Fund تقریباً 4,500 crores ہیں، اس فنڈ میں سے میں اس مارک سے سی ایم صاحب کو بھی request کر رہا ہوں۔

ఇప్పుడు మనం వాటర్ గ్రిడ్ పథకం తీసుకుపస్తున్నాము. అది రావాలంటే టైం పడుతుంది. గంటల్లో, నిముషాల్లో రాదు. శ్రీరాంసాగర్ నుండి కామారెడ్డికి నీళ్లు రావడానికి ఏడు సంవత్సరాలు పట్టింది. ఆ విషయం మన వ్యవసాయ శాఖ మంత్రిగారికి తెలుసు. 2008లో ఫౌండేషన్ వేస్తే, గోదావరి నీరు 2016లో హైదరాబాద్‌కు వచ్చింది. కాబట్టి ఏ ప్రాజెక్టయినా మినిమం నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. అంతకు తక్కువ వ్యవధిలో రాదు.

آج وہ بھوکا ہے، پیاسا ہے، اس کو پانی دو، کھانے کے لئے دال سے دو روٹی سے دو، گرمی میں ہر پانی دیتا ہوں بولتے تو پانی ملنے والی نہیں ہے۔ فی الحال کسان مر رہا ہے، خودکشی کر رہا ہے مر رہا ہے، اس کو سنبھالنے کے لئے آپ specific guidelines کے ساتھ آئیے اور agricultural emergency declare کرکے ان کو زیادہ سے زیادہ فائدہ پہنچائیے۔ یہ میں حکومت سے ڈیمانڈ کر رہا ہوں۔

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, కరువుపై ఈ రోజు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కరువుకు గల కారణం ప్రభుత్వ వైఫల్యాలు అని చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. నిజానికి కరువు ఒక పూటలో, overnightలో రాదు. తెల్లారేసరికి కరువు రాదు. కరువుకు నేపథ్యం ఉంటుంది. ఒకదానికొకటి లింకై, చివరికి కరువు అనే పరిస్థితి ఏర్పడుతుంది. పొద్దున నిద్ర లేవగానే మనకు ఒక్కసారిగా కరువు కనబడదు.

ఏ మాత్రం ముందు చూపు లేకుండా, భవిష్యత్తు పట్ల ఏ మాత్రం అవగాహన అన్నది లేకుండా, అంచనా వేయకుండా, తెలంగాణ ప్రాంతం గురించి, భూముల పరిస్థితి గురించి ఇక్కడ ఉన్న నీటి వసతి ఏమిటి, ఆ నీటిని వాడవలసిన పద్ధతి ఏమిటి అనే విషయాల పట్ల గత ప్రభుత్వాల వైఫల్యమే ఈ నాటి మన కరువుపై చర్చకు దారితీసింది.

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే అనేక చిక్కుముడులు ఎదురైనాయి. వాటినన్నిటినీ ఒకొక్కటిగా విప్పుకుంటూ ముందుకు పోతున్న సందర్భంలో, కరువు నివారణ చర్యల్లో భాగంగా రైతులకు రూ.17,000 కోట్లు input subsidy ఇచ్చిన విషయం గౌరవ సభ్యులందరికీ తెలిసిన విషయమే. అందులో రూ.10,000 కోట్లు ఇప్పటికే రైతులకు వారివారి బ్యాంకు ఖాతాలో చేరింది. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఇదే కాకుండా, నిజామాబాద్ జిల్లాలో ఎర్ర జొన్న రైతులు కావచ్చు, వారు ఐదారు సంవత్సరాల

పాటు బకాయిలు మాఫీ చెయ్యమని పోరాటం కూడా చేశారు. మన ఎల్ఓపి గారికి ఆ విషయం తెలుసు. అప్పుడు ఆ ప్రభుత్వాలు మాఫీ చెయ్యకపోగా, లాఠీ ఛార్జ్ చేశారు. దీనికి కారణం తగిన ముందు చూపు లేకపోవడమే. ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో తీసుకుంటున్నటువంటి చర్యల గురించి మనం ఒకసారి ఆలోచించినప్పుడు, తెలంగాణ సస్యశ్యామలంగా మారేటటువంటి అవకాశం ఉన్నదని తెలుస్తుంది. మనందరం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవాళ్లమే. ఈ రోజు వెయ్యి ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు పడడం లేదు. మా నల్గొండ జిల్లాలో బోర్లు వేసినా ఫ్లోరైడ్ వాటరే. కాబట్టి మా ఉద్యమ సందర్భంలో కూడా తాగునీరు, సాగునీరు గురించే మాట్లాడాము.

కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటాను సంపూర్ణంగా తీసుకుని, తద్వారా కోటి ఎకరాలకు నీళ్లందించాలనే లక్ష్యం ఏదైతే ఉందో, అది నెరవేరేదాకా ఈ కరువు అనేది మనని వెంటాడుతూనే ఉంటుంది.

**12.30 మ.** ఒక రోజు పాపం కాదు ఇది. దాదాపు 40 సంవత్సరాలుగా పాలకులు చేసిన పాపానికి పరాకాష్ట ఇది.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: వర్షాలు రాకపోవడానికి కాంగ్రెస్ పార్టీ వాళ్లు కారణమా? కృష్ణా కు నీరు రాకపోతే తెలంగాణ బాధ్యతనా? కృష్ణా తెలంగాణలో పుట్టిందా?

(అంతరాయం)

శ్రీ కర్నె ప్రభాకర్: మీరు పూర్తిగా వింటే అర్థం అవుతుంది. నేను చెప్పాలనుకున్నది మీరు ముందుగానే గుర్తు చేశారు. మీరు అన్న వర్షానికి కారణమే కృష్ణా, గోదావరి నదులలో నీరు రాకపోవడము, తెలంగాణ హక్కుగా ఉన్న వాటా ఎందుకు రావడం లేదు అంటే కృష్ణా నదీ పైన, కృష్ణా నదీ ఉపనది పైన, గోదావరి, గోదావరి ఉపనది పైన, వందలాది చెక్డ్యాంలు ఎందుకు వచ్చాయి? కాలువల ద్వారా, నదుల ద్వారా, చెరువుల ద్వారా రావలసినటువంటి నీరు మీ ముందుచూపు లేక, మీరు పట్టించుకోకపోవడం వల్ల వాళ్లు చెక్డ్యాంలు కట్టుకున్నారు. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతమైన గోదావరి బేసిన్‌లో ఉన్నటువంటి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌కు ఆ నదులకు రావలసిన నీరు రాకపోవడం ఒకవైపు అయితే, మరోకవైపు కృష్ణా ద్వారా నల్గొండ,మహబూబ్ నగర్, రంగారెడ్డిలో కొంతభాగం కృష్ణా బేసిన్ కొంతభాగానికి నీరు రాకపోవడం, ఈ రోజు కేవలం బోర్ల మీద ఆధారపడే రైతుకు, బావుల మీద ఆధారపడ్డ రైతుకు తప్పకుండా వర్షం పడితేనే వ్యవసాయం చేసుకుంటున్నారు. దానికి కారణం గత పాలకులు. తెలంగాణలో ఉన్నటువంటి ఆదిలాబాద్ అడవి ఎటు పోయింది? షబ్బీర్ అలీగారు ఈ మాట వినాలి.

ఉద్యమకాలంలో రాచకొండగుట్టలు, రాచకొండగుట్టలు, అని మేము చెప్పేవాళ్లం, తను ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా మా రాచకొండగుట్టలలో చాలా భూములు, అడవులు ఉన్నాయని చెప్పేవాళ్లం. ఒకసారి రాచకొండగుట్టలను చూడడానికి వస్తే ఇక్కడ గుట్టలు ఉన్నాయి, కాని చెట్లు లేవు కదా! అని. 15, 20 సంవత్సరాల క్రితం ఆ గుట్టలల్లో నడిస్తే 3 మీటర్ల దూరంలో ఉన్న మనిషిని పేరు పెట్టి పిలవవలసి వచ్చేది. అడవిలో ఎక్కడికి అన్నా తప్పిపోయాడా అని అనుకునేవాళ్లం. ఈనాడు ఆ అడవి ఎక్కడికి పోయింది? అంటే ముందు చూపు లేక, దాని మీద అజమాయిషీ లేక, అడవి అంతా హైదరాబాద్‌కు వంటసరుకుగా మారితే కళ్లు అప్పగించి చూశారు తప్ప, ఒక్కనాడు కూడా దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. నేను చెపుతున్న రాచకొండ గుట్టలే కారణం అయితే, ఈనాడు ఆదిలాబాద్ అడవి, నల్లమల్ల అడవులు అన్ని ఏం అయ్యాయి? కామారెడ్డి నుండి పోతుంటే వారి నియోజక వర్గంలో పెద్ద అడవి ఉండేది, అది ఎటు మాయం అయ్యింది? ఈ రోజు అడవి మాయం అయ్యింది కాబట్టే వర్షాలు రావడం లేదు. అందుకే మన ముఖ్యమంత్రిగారు కరువుకు ఉన్న కారణాలు ఏమిటి? కరువు పోవాలంటే తీసుకోవలసిన చర్యలు ఏమిటి? ఆ చర్యలలో భాగంగా రైతు భారంగా మోస్తున్న భారాన్ని ప్రభుత్వాలు బాధ్యత వహించి, బాకాయిల పేరుతో ఉన్నటువంటి వాటిని రద్దు చేసి, వారికి కరువు భత్యం అనేటువంటిదానిని ఇస్తూ, మరొకవైపు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని 40,000 కోట్ల చెట్లను పెంచాలని తద్వారా పోగొట్టుకున్న అడవిని తిరిగి

తెచ్చుకోవాలని, అడవి పెరిగితే వర్షాలు కురుస్తాయని, వర్షాలు పడితే చెరువులు నిండుతాయి, దానిద్వారా వ్యవసాయం పెరుగుతుంది.

వ్యవసాయం పెరిగితే అన్ని వర్ణాలవారు ఆదారపడ్డ వ్యవసాయం తిరిగి ఉద్భవిస్తుంది. ఎప్పుడైనా గతం గురించి మాట్లాడకుంటే వర్తమానం అర్థం కాదు, వర్తమానం గురించి ఆలోచించకుంటే భవిష్యత్ అంధకారంగా ఉంటుంది. ఇప్పటికే తాత్కాలికంగా చేస్తున్న కార్యక్రమాలు చేస్తూనే ఉన్నా, కరువు వెంటాడుతూనే ఉంది. కరువు వెంటాడుతుంది అని షబ్బీర్ అలీ గారు అంటే కరువుకు కారణాలు విశ్లేషించుకోకపోతే, సమస్యలు తీర్చడానికి అర్థం కాదు కాబట్టి ఆ వైపుగా ప్రభుత్వం ముందుకు పోతుంది. దీనికోసం కేంద్రప్రభుత్వాన్ని సహాయం కోరింది కాకపోతే షబ్బీర్ అలీ గారు కోరినట్లు రూ.5,000 కోట్లు అడగకపోవచ్చు. వారి అంచనాలు ప్రభుత్వ అంచనాల కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఉంటాయి. అవసరమైన రూ.3,064 కోట్ల సాయం డిసెంబర్, 2015 నాటికి కోరింది.

ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకుంటు జిల్లాలవారీగా కలెక్టర్స్ నుండి కరువు సమాచారాన్ని తెప్పించుకొని 231 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. తెలంగాణకు ఒక ప్రత్యేకమైన జియోగ్రాఫికల్ పరిస్థితులు ఉంటాయి.

నదులు ఉన్నప్పటికి నదుల నుండి నీటిని వాడుకోకపోవడం, అవి ధవళేశ్వరం ప్రాజెక్టుకు, ఇటు కృష్ణా బ్యారేజ్‌కు చేరాయి. కాని మన దగ్గర మాత్రం ప్రాజెక్టులు కట్టలేదు. పూర్తిగా బోర్ల మీద ఆధారపడ్డ రైతుకు అనేక సమస్యలు ఉంటాయి. బోరు వెయ్యాలి, బోరు పడదు, పడితే మోటారు తీసుకొని రావాలి, విద్యుత్ రావాలి, అచ్చు కట్టాలి, వ్యవసాయం చెయ్యాలి ఇన్ని పనులు చెయ్యడానికి రైతు పడే కష్టం అంతా, ఇంతా కాదు. కాళ్లు అడ్డం పెడితే నీళ్లు వచ్చే అవకాశం దాదాపు 5 జిల్లాలకైతే అసలే లేదు.

నదీ పరివాహక ప్రాంతమైన గోదావరి ప్రాంతం తప్పిస్తే, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలు కూడా ఈ బోర్ల మీద ఆధారపడే పరిస్థితిలోనే ఉన్నాయి. ఒక ఉదా. 2002లో అలంపూర్ నుండి గద్వాల్ కు పాదయాత్ర చేస్తున్నాం అందులో నాయినీ నరసింహారెడ్డిగారు, పద్మారావుగారు కుడా ఆ పాదయాత్రలో ఉన్నారు. ఒకదగ్గర 15, 20 మంది మహిళలు ఆమయదం చేనులో కలుపుతీస్తున్నారు. ఆనాటి మా అధ్యక్షుడు వాళ్ల దగ్గరకు వెళ్లి వాళ్ల టిఫిన్ బాక్స్‌లు అడిగారు. ఆ టిఫిన్ బాక్స్‌లో ఏం ఉందా అని చూసారు. దానిలో దొడ్డు అన్నం, గొడ్డుకారం ఉన్నాయి. నోట్లోవేసుకుంటే కళ్లలో నీళ్లు వచ్చాయి. అమ్మా మీకు రోజుకు ఎంత ఇస్తారు అని అంటే ఆవిడ రోజు రూ.15 ఇస్తారని చెప్పింది. మేము అందరం ఆశ్చర్యపోయాము కనీసం టిఫిన్ కూడా రాదు కదా అని. మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపూర్ దగ్గర సరిగ్గా 24 కిలోమీటర్ల దూరంలో జరిగిన సంఘటన. అప్పుడు కె. చంద్రశేఖర్ రావు గారు ఒక మాట అడిగారు.

**12.40 మ.**

ఏమ్మా, ఎర్రటి ఎండలో పని చేస్తున్నారు కదా, రోజుకి ఎంత కూలీ ఇస్తున్నారు మీకు అని ముఖ్యమంత్రి గారు అడిగితే – రూ.15 ఇస్తున్నారని ఆ అమ్మ చెప్పింది. ఆ సమాధానం విని వెనక ఉన్న వాళ్లం నోరెళ్లబెట్టాం, ఆశ్చర్యపోయాం. రూ.15 ఒక టిఫిన్‌కి అయిపోతున్నది, మరి రూ.15లతో ఎలా బతుకుతారని ఆశ్చర్యపోయాం. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలంపూర్‌కి సరిగ్గా 24కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతం ఇది. ఇక్కడ మహబూబ్‌నగర్ జిల్లాకి చెందిన శాసన మండలి సభ్యులు కూడా ఉన్నారు. కెసిఆర్ గారు మళ్లీ ఒక ప్రశ్న అడిగారు. అమ్మా ! భత్యం పెంచమని మీ రైతుని అడగలేదా? అని. ఆమె పెద్దగా చదువుకున్నది కాదు, అంతగా లోకజ్ఞానం ఉన్న వ్యక్తి కాదు. ఒకవేళ మేము భత్యం పెంచమని అడిగితే తెల్లారే మా రైతు వ్యవసాయం బంద్ పెట్టుకుంటాడు సార్, భత్యం పెంచమని అడగం అని ఆ అమ్మ చెప్పింది.

అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడైనా కావచ్చు, భారతదేశంలో ఎక్కడైనా కావచ్చు, భూస్వాముల మీదరైతు కూలీల పోరాటం ఉంటుంది, వారిద్దరి మధ్య చాలా తీవ్రమైన వైరుధ్యం ఉంటుంది, రైతుల మీదరైతు కూలీల పోరాటం ఉంటుంది. కానీ ఒక రైతుకూలీ రైతు మీద సానుభూతి చూపించిన చరిత్ర ఎక్కడైనా ఉంటుందా? ఒక్క తెలంగాణాలో మాత్రమే ఉంటుంది. ఆ పుణ్యం గత పాలకులదే. రైతు మీద రైతు

కూలీలు సానుభూతి చూపించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ పరిస్థితులు ఏర్పడడానికి పుణ్యం కట్టుకున్న గత పాలకులే కరువు వచ్చింది, కరువు వచ్చింది, దానికి మీరే కారకులని కేవలం రెండు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడితే ఎలా కరెక్టు అవుతుంది? రాత్రికి రాత్రి ఛూమంతర్ చేసి, మ్యాజిక్ చేసి ఈ కరువును ఒకేసారి పోగొట్టలేము. కరువు పోవాలంటే ప్రణాళిక ఉండాలి. కరువు పోవాలంటే పడుతున్న కష్టాలకు కారణాలు వెతకాలి. ఆ కారణాలు వెతికితే కరువు పోయే అవకాశం ఉంటుంది. కరువును అధిగమించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు, అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తూ, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీనివాసరెడ్డిగారు స్వయాన రైతు బిడ్డ. ఆయనకి అనునిత్యమూ రైతు ముచ్చటే తప్ప మరొకటి లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ కావచ్చు, పాలీహౌస్ కావచ్చు, స్ప్రింక్లర్స్ కావచ్చు, అనేక రకాలుగా ఏనిముషానికి ఏమి అవసరం ఉంటుందో అవన్నీ సమకూర్చే ప్రయత్నంలో మా మంత్రిగారున్నారు.

అధ్యక్షా, వ్యక్తిగతంగా నేను నాగలి పట్టకపోయినా మాది వ్యవసాయ కుటుంబం. వాస్తవానికి మాది వరి పండే భూమి. అద్భుతమైన పంటలు పండే భూమి మాది. దాంట్లో ఇప్పుడు పత్తి వేస్తున్నాం. నీళ్ల లేకపత్తి వేస్తున్నాం. గుంటూరు ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లు మేము పత్తి పండిస్తాం, మీభూమి ఇవ్వండి, సంవత్సరానికి ఇంత ఇస్తామనంటే వాళ్లకి ఇచ్చాం. దురదృష్టం ఏమంటే అతనికి కూడా గిట్టుబాటు కాలేదు. అంటే అవగాహన ఉన్న మాలాంటివాళ్లే ఆ భూములను లీజుకి ఇస్తున్న పరిస్థితుల్లో, ఏభూముల్లో ఏమి పండుతాయి, ఏనిముషానికి ఏమి కావాలో అవగాహన లేకుండా రైతులు వ్యవసాయం చేసుకుంటూ పోతున్నారు. నష్టం కూడా అదేవిధంగా జరుగుతోంది. కాబట్టి ఎప్పుడు ఏపంటలు వేస్తే ఉపయోగమనే విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక సంపూర్ణమైన అవగాహన చేసుకొని ముందుకు పోతోంది. బహుశా రెండు, మూడు రోజుల క్రితం అనుకుంటా, ప్రతి మండలంలో ఎ.ఇ.ఓ నియామకాలు జరపాలని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

అంతేగాకుండా నియోజకవర్గానికి ఒక ఎ.డి.ని నియమించాలని నిర్ణయించినట్లు మేము పత్రికలలో చదివాము. జరుగుతున్న నష్టాన్ని సూక్ష్మ పద్ధతిలో ఆలోచన చేసి, తద్వారా జరిగిన నష్టం భవిష్యత్తులో జరుగకూడదనే దూరదృష్టి గల ఈప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నష్టానికి కారకాలైన వాళ్లు, రైతుల చావులకి కారకులైన వాళ్లే మళ్లీ ఈరోజు మాట్లాడితే రైతులు ఊరుకోరనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విమర్శిస్తే బాగుంటుందని గుర్తు చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి 22మాసాలు అయిపోయింది. ఈ రాష్ట్రంలో వచ్చిన కరువును ఏవిధంగా ఎదుర్కొంటారో చెప్పమని అడుగుతున్నాం. ఇదే సభలో, నవంబర్ 20, 2014న డిప్యూటీ సియం/రెవెన్యూ మినిస్టర్ గారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. దాని ప్రకారం – 459 మండలాలకు గాను 332 మండలాలలో డెఫిసిట్ రెయిన్‌ఫాల్ ఉందని చెప్పారు. అలాంటప్పుడు కరువు మండలాలను ప్రకటించవద్దని ఎవరన్నారు?

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, యల్‌ఓపి షబ్బీర్ అలీ గారు, కర్నె ప్రభాకర్ గారు చాలా మంచి సూచనలు చేశారు. ఒకరినొకరు నిందించుకోవడానికి ముందు వాస్తవాలను కూడా అవగాహన చేసుకుంటే చాలా మంచిది. ఇక్కడ గానీ, అక్కడ గానీ రైతుల ఆత్మహత్యలే. నిజమే, కరువున్న మాట వాస్తవమే. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న మాట కూడా వాస్తవమే. దాన్నెవ్వరూ కాదనడం లేదు. ఈపరిస్థితికి దారితీసిన కారణాలేమిటి? దీనికి కారకులెవరు? అనే విషయాన్ని మనం ఒకసారి బేరీజు వేసుకోవాలి. మొన్న కూడా చెప్పాను బాధ్యత గల ప్రభుత్వాలు ఏమి చేయాలో. జనాభాలో 75శాతం మంది రైతులున్నారు. ఈరైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా పథకాలను రూపొందించాలి. రూపొందించిన పథకాలను

తు.చ.తప్పకుండా అమలు చేయాలి, అమలు చేస్తేనే రైతు బతుకుతాడు. కేవలం నోటి మాటలు చెప్పి ప్రకటనలు చేసి, మసిపూసి మారేడుకాయ చేస్తే రైతుల ప్రయోజనాలు నెరవేరవు.

షబ్బీర్ ఆలీగారు చాలా సీనియర్ నాయకులు, మంత్రిగా కూడా చేశారు. వారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొస్తున్నాను. తెలంగాణాలో ఈరోజు సాగు చేస్తున్న రైతులు/రైతు హోల్డింగ్స్ మొత్తం 53.52 లక్షలు. వీళ్లంతా పట్టాదారులు. ఇంతమంది రైతులు పండిస్తున్నపుడు వారికి కల్పిస్తున్న సదుపాయాలేమిటి? 1.67కోట్ల ఎకరాల భూమి ఈ 53.52 లక్షల మంది రైతుల చేతుల్లో ఉంది, పట్టాలు చేసిన భూములు ఇవి.

అందులో ఎన్ని ఎకరాలకు మనం ప్రాజెక్టుల ద్వారా , మైనర్, మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కావచ్చు, నీళ్లు ఇచ్చాం? అంతా కలుపుకుంటే పది లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు. రైతులు సొంతంగా వేసుకున్న 20 లక్షల బోర్ల కింద కొన్ని భూములున్నాయి. కరెంటు వస్తే పండుతుంది లేకపోతే ఎండుతుంది. దానిక్రింద 40 లక్షల ఎకరాల భూమి ఉంది. దాదాపు ఒక కోటి ఎకరాలలో సాగునీరు లేకుండా వర్షాధార పంటలు పండిస్తున్నారు. ఆ వర్షాధార పంటలు పండిస్తున్న దాంట్లో ఇంకా undeveloped land ఉంది. డెవలప్ అయి వర్షాధార పంటలు పండుతున్న విస్తీర్ణం 43లక్షల ఎకరాలు. ఒకరినొకరు నిందించుకోవడం కాదు. వాస్తవాలు తెలుసుకోవాలి. కర్నె ప్రభాకర్‌గారు వాస్తవం చెప్పారు. గోదావరి, కృష్ణా జలాలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు నేడు రూపొందించిన పథకాల లాగా ఆనాటి నాయకులు కూడా రూపొందించి మనస్ఫూర్తిగా అమలు చేసి ఉంటే ఈరోజు తెలంగాణాలో కరువు శాశ్వతంగా పరిష్కారం అయ్యేది. ఈరోజు కరువు ఉండేది కాదు. ఒక కోటి ఎకరాలు నీళ్లు లేక పంటలు పండడం లేదు. ఉన్న పైర్లు కూడా ఎండిపోతున్నాయి. వాస్తవాలను మాట్లాడుకుంటే చాలా మంచిది. కర్నె ప్రభాకర్‌గారు చాలా చక్కగా చెప్పారు, దాన్ని నేను సమర్థిస్తున్నాను.

శ్రీ పూల రవీందర్(ఉపాధ్యాయ నియోజకవర్గం-వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, కరువు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అదే విధంగా విచారాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాను. వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాల మీద మాట్లాడడానికి బదులు కరువు మీద మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడడం విచారకరం. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నది. 21నెలల క్రితం అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి కంటె ముందు ఈ తెలంగాణ ప్రాంతం సీమాంధ్ర ముఖ్యమంత్రుల పరిపాలనలో ఉండడం వల్లనే ఈరోజు కరువు రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మారిపోయింది. కాలు అడ్డం పెడితే పారే పరిస్థితులు, సర్ఫేస్ వాటర్ లభ్యత ఆంధ్రా ప్రాంతంలో ఉంటే, కృష్ణా గోదావరి ఈ రెండు నదులు తెలంగాణ ప్రాంతం నుంచి ప్రవహిస్తున్నా, ఈ తెలంగాణ ప్రాంతానికి గత 60సంవత్సరాల కాలంలో ఏమేరకైతే ప్రాజెక్టులు కట్టి, ఈ నదీ జలాలను ఏమేరకు ఉపయోగించుకోవాలనే ఆలోచన ఆనాటి పాలకులు చేయకపోవడం వల్లే ఈరోజు తెలంగాణ పూర్తిగా కరువులో మగ్గిపోతోంది. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా నల్గొండ, మహబూబ్‌నగర్ .. ఈ రెండు జిల్లాలలో ప్రతి సంవత్సరమూ తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది ఉంటుంది, ఎప్పుడూ వెనకబడే ఉంటాయి. మరీ ఈరెండు సంవత్సరాల నుంచి పదికి పది జిల్లాల పరిస్థితి ఈవిధంగానే ఉంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు వ్యవసాయానికి సంబంధించి పాలీహౌస్ కల్టివేషన్, గ్రీన్‌హౌస్ కల్టివేషన్‌ను ప్రోత్సహించి ఒక్కొక్క రైతుకి లక్షల రూపాయల సబ్సిడీ ఇచ్చి కూరగాయలు, పండ్లు, పూలు పండించడానికి ఇతోధికంగా సహాయం చేస్తున్నారు. పూర్తిగా వర్షాధారంగా ఇది ఉండదు కాబట్టి దూరదృష్టితో రైతుల కొరకు దీన్ని ఆలోచన చేశారు. వందల వేల ఎకరాలకు ఈవిధంగా నేడు ముఖ్యమంత్రిగారు ఇస్తున్నట్లుగా ఆనాటి ప్రభుత్వాలు కూడా ఇచ్చి ఉంటే ఇప్పటికి మన రైతుల పరిస్థితులు మారిపోయేవి. కృష్ణా, గోదావరి నదుల మీద పైన ఉన్న రాష్ట్రాలు మినీ ప్రాజెక్టులు అనుకోండి,

చెక్‌డ్యాములు అనుకోండి, సుమారుగా నాలుగు వందల పైచిలుకు కట్టి ఎక్కడికక్కడ నీళ్లు కట్టడి చేసినపుడు, గత పాలకులు అనాలోచితంగా ఉండడం వల్లే ఈరోజు మనకి ఈపరిస్థితి ఏర్పడింది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో కనీసం తాగునీటికి సరిపడ నీళ్లు కూడా లేని పరిస్థితి రావడం జరిగింది. అంటే కేవలం వర్షాలు లేకపోవడం అన్నదే ప్రధానంగా తీసుకోవద్దు . మరో రెండు, మూడు సంవత్సరాలు వర్షాలు లేకపోతే ఏమి చేయాలో మన ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారి లాగా ఆరోజు వాళ్లు ఆలోచించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. కృష్ణా నది మీద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసినా, ఆరేడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా, పొరపాటున కృష్ణానది నుంచి తెలంగాణ ప్రాంతానికి ప్రవాహం రాకపోతే, గోదావరి నీళ్లు లేని పక్షంలో ప్రాణహిత, పెనుగంగ, ఇంద్రావతి లాంటి ఉపనదుల మీద ప్రాజెక్టులు ప్లాన్ చేస్తే, మరో రెండేళ్లయినా, మూడేళ్లయినా వర్షాలు రాని పక్షంలో మనకు వందల టియంసి ల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేసి అటు తాగునీటికి, ఇటు సాగునీటికి రాబోయే రోజుల్లో ఇబ్బంది లేకుండా చేసే అద్భుతమైన ఆలోచన విధానం నడుస్తోంది.

తాగునీటి విషయానికి వస్తే – 20ఏళ్ల క్రిందే మన గౌరవ ముఖ్యమంత్రిగారు తాను ప్రాతినిధ్యం వహించిన సిద్ధిపేట నియోజకవర్గానికి వాటర్‌గ్రిడ్ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, మూస పద్ధతిలో పరిపాలన కాకుండా అసలు ఈ తెలంగాణ ప్రాంతం ఏమి కోరుకుంటోంది, పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి, వీరికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమి చేయాలి, రైతులలో ఎలా చైతన్యం తీసుకురావాలి, ఏ పంటలు పండించాలి, ఈరాష్ట్రాన్ని ఒక విత్తన భాండాగారంగా చేయాలని ఆలోచించారు. మంత్రులు గానీ, ముఖ్యమంత్రి గానీ ఒక దూరదృష్టితో, ఒక విజన్‌తో పరిపాలన చేస్తే ఇబ్బందులు వచ్చినా అధిగమించడానికి అవకాశం ఉంటుంది. మనకు కొన్ని పరిస్థితులు ఎదురు కావచ్చు. వర్షాలు రాకపోతే ఎవరమూ ఏమీ చేయలేం. కానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ఆ ఏర్పాట్ల మీద ప్రస్తుత మన ముఖ్యమంత్రిగారు గంటలు గంటలు, రోజులు తరబడి, నెలల తరబడి ఈరాష్ట్రానికి ఏమి చేయాలి, ఈరాష్ట్రానికి ఇబ్బందులు లేకుండా ఎలా చేయాలని ఆలోచిస్తున్నారు.

231 మండలాలలో ఈరోజు కరువుందని అంటున్నాం. రైతుని యూనిట్‌గా తీసుకోవాలి. ఈ 231 కాదు, ఇవి 400 వరకు పెరుగుతాయి. ఉదాహరణకి నల్గొండ జిల్లాలో 27కరువు మండలాలని అంటున్నాం, మరి మిగతా 37 మండలాలలో కరువు లేదా అంటే అది వాస్తవం కాదు. కేవలం కమాండ్ ఏరియాలో ఉన్నంత మాత్రాన కరువు మండలాలు కాకుండా పోవు. ఆ మండలాలు కూడా కరువు మండలాలుగా ఉన్నాయి. కొన్ని సంవత్సరాల తర్వాత కృష్ణా నది క్రింద పారుదల ఉన్న ప్రాంతాలు నేడు వర్షాకాలం పంటలకు గానీ, వేసవి పంటలకు గానీ, రెండు పంటలకీ రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఆనాటి పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని పూర్తిగా మరచిపోయారు. వర్షం పడితే ఈనీళ్లు చెరువుల్లోకి ఎక్కడ పోతాయోనని అవి కూడా నదుల్లోకి పోయేలా చేశారు, ఆరోజు చెరువుల్లో పూడిక తీయలేదు. ఇంత వెనకబడిన తర్వాత కరువు రాకపోతే ఏముంటుంది? గతంలో చెరువుల పూడిక తీసి, మరమ్మత్తులు చేసి ఉంటే ఈరోజు మన ప్రాంతంలో భూగర్భ జలాలు వందల ఫీట్ల క్రిందికి వెళ్లేవి కాదు.

సాగునీటి తర్వాత మంచినీటి కోసం కూడా ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. ఒక 70శాతం ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకుంటున్నా, వాటిని ఏవిధంగా పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. క్రింది స్థాయిలో ఉండే ఒక సామాన్య పౌరుడి జీవన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. ఈఆలోచన ఆనాడే పాలకులకు ఉండి ఉంటే నేడు ఈపరిస్థితి ఉండేది కాదు. ఇన్ని ఇబ్బందులున్నాయి కాబట్టి ప్రభుత్వపరంగా రూ.702కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీకి వుంం ప్లాన్ చేసుకుంటున్నాం. పనికి ఆహార పథకం క్రింద వాళ్లకి మరో 50రోజులు పెంచే ఆలోచన చేస్తున్నాం. తాగునీటికి సంబంధించి ఇప్పుడు బోర్లు వేసినా అవి సక్సెస్ కావు కాబట్టి ఎక్కడికక్కడ వ్యవసాయ బోర్లను లీజుకి తీసుకొని ట్యాంకర్ల

ద్వారా నీటిసరఫరా చేయాలనే ఒక మంచి ఆలోచనతో మనం ప్లాన్ చేసుకుంటున్నాం. దాహం అయినప్పుడే బావి త్రవ్వే వ్యవహారం గతంలో ఉండేది. భవిష్యత్తులో మనకు మంచినీటి అవసరం ఉంటుంది కాబట్టి ఇప్పుడే బావి తవ్వాలనే ఆలోచన ముందే చేశాం. అటువంటి ఆలోచన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉండడం ముదావహం. 14ఏళ్ల ఉద్యమ కాలంలో వారు తెలంగాణాలోని అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు తిరగడం వల్ల ఎక్కడ నదులున్నాయి, ఎక్కడ వాగులున్నాయి, ఎక్కడ వంకలున్నాయి, ఎక్కడ చెక్‌డ్యాములు కట్టాలో అవగాహన, ఆలోచన కలిగిన ముఖ్యమంత్రిగారు ఈరోజు ఉండడం అదృష్టం.

1.00 మ. అదేవిధంగా వ్యవసాయ పరంగా మంచి అనుభవజ్ఞులైనటువంటి గౌరవ మంత్రి వర్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ఎక్కడికక్కడ అటు పశు సంవర్ధక శాఖను గాని, మత్స్య శాఖను గానీ, ఇటు వ్యవసాయ శాఖను గానీ అన్ని విధాలుగా ఎలా ప్రణాళిక వేసుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం చేసుకొని పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో కంటే చాలా మెరుగైన పరిస్థితిలో ఉంది విద్యుత్తు. త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నా గానీ కనీసం గాలి అయినా వచ్చే విధంగా ఆ విద్యుత్తు ఉంది. ఆ వైపు ఆలోచనలు చేసి ముందుకు వెళుతుంది. అలాగే ఏప్రిల్, మే నెలల్లో మంచినీటికి ఇంకా ఇబ్బంది అవుతుంది. కాబట్టి, ముందు జాగ్రత్తగా ప్రణాళిక చేసుకోవాలని అధికారులను కోరుతున్నాను. అట్లాగే పంట పొలాలు గానీ, పప్పు ధాన్యాలకు సంబంధించిన పంటలైతే చాలా నష్టపోయాయి. కాబట్టి మండలాను యూనిట్స్‌గా కాకుండా రైతు యూనిట్‌గా చేసినట్లయితే మనకు నిర్ధిష్టమైన ఆధారాలు లభిస్తాయి. అప్పుడు రైతుకు లాభం జరుగుతుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయంలో ముందుకు వెళ్తున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు.

శ్రీ ఎన్.రామచంద్రరావు(పట్టభద్రుల నియోజకవర్గం–మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, కరువుపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు మరియు సహచర సభ్యులకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేది అన్ని పార్టీల కోరిక మరియు తెలంగాణ ప్రజలందరి ఆకాంక్ష. అయితే మనకు ఉన్నటువంటి భౌగోళిక disadvantages వల్ల గానీ, నీటి వసతి సరిగ్గా లేకపోవడం వల్ల గానీ కరువుపై చర్చించడమనేది ప్రధానమైనటువంటి అంశంగా మారింది. అలాగే మన ప్రాంతంలో చాలామంది రైతులు బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటారు. ఈ కరువు వలన గత కొన్ని నెలలుగా అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి సంఘటనలు చూడడం జరిగింది. దానిపై గత సమావేశాల్లో కూడా మనం చర్చించడం జరిగింది.

ముఖ్యంగా వానలు సరిగ్గా రాకపోవడం కూడా కరువుకు ప్రధాన కారణం. అందుకే Water Management Policyలో భాగంగా Rain Water Harvesting Pits లాంటి అనేకమైనటువంటివి వాటర్‌ని conserve చేయడానికి ఈమధ్య కాలంలో శాస్త్రవేత్తలు మనకు చెబుతున్నారు. ఒకరిపై ఒకరు నిందించుకుంటే ఈ సమస్యకు పరిష్కారం రాదు.

ప్రకృతి వైఫల్యాల విషయంలో ప్రభుత్వానికి గానీ, రాజకీయాలకు సంబంధం లేదనే విషయం మనందరికీ తెలుసు. అదేవిధంగా ఇది ఒక రాజకీయ అంశం కూడా కాదు. ఎందుకంటే, తెలంగాణ రైతులతో, వారి జీవితాలతో ముడిపడి ఉన్న అంశం.

ముఖ్యంగా కరువు మండలాలు ప్రకటించే విషయంలో కొన్ని వివాదాలు వచ్చాయి. గత సమావేశంలో ఇదే హౌజ్‌లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏ, ఏ మండలాలు కరువు మండలాలున్నాయనేది గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి సమయానికి పంపించారా? లేదా అనేదానిపై కూడా చర్చించడం జరిగింది.

మనకున్న సమాచారం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి Central Drought Team తెలంగాణకి రావడం జరిగింది. ఆ High Level Committee కూర్చొని దాదాపు 231 మండలాలని కరువు మండలాలుగా ప్రకటించారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏదైతే కరువు సహాయాన్ని అడుగబడిందో అందులో కొంతవరకు నిధులు కూడా కేంద్ర

ప్రభుత్వం వారు విడుదల చేయడం జరిగింది. మిగతా నిధులు కూడా రాబట్టుకోడానికి ఈరోజు మనందరం కూడా ప్రయత్నాలు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రానికి ఎక్కువ నిధులు సాధించుకోవాలంటే మనందరం కూడా కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రైతులు పడుతున్న కష్టాలు కూడా కేంద్ర ప్రభుత్వం వారు తెలుసుకోవడం జరిగింది. మొన్న వచ్చినటువంటి Drought Committee కూడా కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి గారైన శ్రీ రాధామోహన్ సింగ్ గారికి నివేదికను అందజేయడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండారు దత్తాత్రేయ గారు కూడా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిసి తెలంగాణ ప్రాంతం యొక్క కరువును వివరించడం జరిగింది. దానికి వెంటనే కేంద్ర మంత్రి వర్యులు మరియు గౌరవ ప్రధాన మంత్రి గారు కేంద్ర ప్రభుత్వ పాలసీ అయిన Vision-2050ని దృష్టిలో పెట్టుకొని కరువు ప్రాంతాలకు సహాయంగా రావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నేను ఒకే సలహానిస్తున్నాను. All Party Delegatesతో ఒక టీం ఢిల్లీకి వెళ్లి, అక్కడ గౌరవ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని మరియు ప్రధానమంత్రి గారిని కలిసి మనకు రావలసిన నిధుల్ని విడుదల చేసుకోవాలని కోరుతున్నాను. అలాగే కేంద్రం నుండి కరువు ప్రాంతాలకు రావాల్సిన కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటిని రాబట్టుకోడానికి నావంతు సహాయంగా ఖచ్చితంగా నేను నా పార్టీ తరఫున దానికి సిద్ధంగా ఉన్నాను.

మన వ్యవసాయ శాఖ మంత్రి గారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. కరువుకు కారకులు ఎవరనేది కాకుండా, దీనిని రాజకీయం చేయకుండా అందరం కలిసి ముందుకు తీసుకుపోతే బాగుంటుంది. చెట్లు గానీ, వనాలు గానీ, తరిగిపోతున్నటువంటి అటవీ ప్రాంతాల గురించి కొందరు గౌరవ సభ్యులు ప్రకృతి వైఫల్యాల గురించి మాట్లాడడం జరిగింది.

గత సంవత్సరంలోని వర్షపాతాన్ని చూసుకుంటే తెలంగాణలోని అన్ని జిల్లాలతో పోలిస్తే ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే కొద్దిగా ఎక్కువ వర్షాలు కురిశాయి. అలాగే మహబూబ్‌నగర్, నల్గొండ మరియు వరంగల్‌లో అత్యల్ప వర్షపాతం నమోదయింది. దానికి కారణమేమంటే అక్కడ చెట్లు, వనాలు లేకపోవడమని అర్థం అయింది.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి హరితహారం ప్రాజెక్టులో 40లక్షల చెట్లు నాటాలని ఏదైతే టార్గెట్ పెట్టుకున్నామో, అందులో సగమే చెట్లు నాటించడం జరిగిందని మొన్ననే గౌరవ మంత్రివర్యులు తెలియజేయడం జరిగింది. కానీ, అందులో కొన్ని చెట్లు మాత్రమే జీవించి ఉన్నాయి. ఇలా తాత్కాలిక ప్రణాళికతో కాకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సి ఉందని నేను సూచిస్తున్నాను. నా చిన్నప్పుడు వన మహోత్సవం అనే కార్యక్రమం చేస్తుండేది. ఇప్పుడది దీర్ఘకాలంలో హరితహారంగా మారిందని అనుకోవాలి. అసలు నీరే లేదు, చెట్లు ఎలా బ్రతుకుతాయనే విషయాన్ని మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా Central Delegation Team ఏవైతే అనుమానాలు వ్యక్తం చేశాయో, వాటిమీద భారతీయ జనతా పార్టీ కూడా వారిని కలువడం జరిగింది. కేంద్రం గానీ, రాష్ట్రం గానీ వ్యవసాయ శాఖ నుండి రైతులను ఆదుకోవాల్సిన విషయంలో గానీ, వారికి భరోసా కల్పించే విషయంలో గానీ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. కరువును భయంగా చూపెడితే రైతు భయపడిపోతాడు. కరువు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేటువంటి ఆలోచన రైతులకి రావాలి. కరువు సమయంలో ప్రత్యామ్నాయంగా రైతులు ఏ పంటలు వేస్తే బాగుంటుందనేది చెప్పాలి. అదేవిధంగా కరువు సమయంలో రైతులు పశువులను కూడా నష్టపోయినటువంటి విషయాల్ని మనం గమనిస్తున్నాము. అయితే వాటిని కూడా మనం కాపాడాల్సిన అవసరం ఉన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల్ని ఆదుకోడానికి కావాల్సిన కార్యక్రమాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దీర్ఘకాలిక ఆలోచనతో గౌరవ ప్రధానమంత్రి చేసిన Vision-2050 కార్యక్రమం లాగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా

కరువు ప్రాంతంలో ఉన్నటువంటి రైతులకు ఏదైనా నరేగా లాంటి సహాయం అందించాలని కోరుతున్నాను.

అత్యల్ప వర్షపాతం ఉన్నదనే కారణంగా కేంద్రాన్ని మనం నిధులు కోరడం వల్ల మన రాష్ట్రం ధనిక రాష్ట్రంగా గానీ, సర్ప్లస్ రాష్ట్రంగా గుర్తింప బడి, ఇతర ఏజెన్సీల ద్వారా మనం అప్పులు తీసుకురాలేమనే ఆలోచనతో, ప్రభుత్వం కరువు మండలాలను సరిగ్గా ప్రకటించకపోతే మన ప్రాంతానికి, రాష్ట్రానికి, మన రైతులకి ఎంతో నష్టం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అందుకని సర్ప్లస్ రాష్ట్రమనే పంథాతో పోకుండా నిజంగా వాస్తవాన్ని గుర్తించి కేంద్ర సహాయానికి గానీ, ఇతర ఏజెన్సీల నుండి వచ్చే సహాయానికి గానీ వెనుకాడగూడదని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారించే చర్యలకు తీసుకునే ప్రతి విషయంలో భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది. కాకపోతే, చిత్తశుద్ధితో రాజకీయం చేయకుండా ఆ కరువు నివారించే కార్యక్రమాలు ఏవైతే ఉంటాయో వాటిలో అందరిని confidence లోకి తీసుకొని ముందుకుపోతే బాగుంటుందనే విషయాన్ని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు గౌరవ ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు మాట్లాడిన దాని ప్రకారం కేంద్రానికి జనవరి మాసం గైడ్‌లైన్స్ ప్రకారంగా కరువు మండలాలు ప్రకటించి నేను, ఉప-ముఖ్యమంత్రి గారు కలిసి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారైన శ్రీ రాధామోహన్ సింగ్ గారికి ఒక మెమోరాండం ఇచ్చాం.

(గౌరవనీయులైన వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారైన శ్రీ రాధామోహన్ సింగ్ గారికి సమర్పించిన మెమోరాండాన్ని సభలో చూపించడం జరిగింది)

రివైజ్ చేసినటువంటి మెమోరాండంలో రూ.3,064 కోట్లు అడిగాము. గౌరవ రాధామోహన్ సింగ్ గారు సహృదయంతో ఇంతకుముందు ప్రభుత్వాల కంటె కొంచెం ఎక్కువగానే ఇస్తామని ప్రకటించడం జరిగింది. వారు ప్రకటన చేశారు. హైదరాబాద్‌కు హార్టీకల్చర్ యూనివర్సిటీ శంఖుస్థాపనకు వచ్చిన రోజు కూడా విమానాశ్రయానికి వెళ్లి నేను రిసీవ్ చేసుకున్నాను. వారు కూడా ఎక్కువ ఇస్తామని చెప్పారు. కానీ అంత ఇవ్వలేక రూ.791కోట్లు మాత్రమే ప్రకటించడం జరిగింది. అందులోనుండి కేవలం రూ.56కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఏదేమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు రాబట్టుకోడానికి అందరం కలిసి ఢిల్లీకి వెళ్దాం.

శ్రీమతి ఆకుల లలిత(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, కరువు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు మాట్లాడుతూ మీ పాపం వల్లనే డ్రౌట్ ఏర్పడిందని చెప్పడం చాలా బాధాకరం. గతంలో టిడిపి హయాంలో కూడా వర్షాలు పడలేదు. ఆ టిడిపి నాయకులంతా కూడా ఇక్కడికి వచ్చారు. కాబట్టి, వాళ్ల కాలు గుణమా, మరి మీ కాలు గుణమా మాకు వర్షాలు పడలేదు. కష్టపడి రాష్ట్రం తెచ్చుకొని అందరం సుఖపడుతామని అనుకున్నాము గానీ వర్షాలు లేక రైతులమంతా కష్టాలు పడాల్సి వస్తుందని అనుకోలేదని గ్రామాల్లోని ప్రజలంతా అనుకుంటున్నారు.

(గౌరవ సభ్యులు శ్రీ బి.వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు శ్రీ బలసాని లక్ష్మీనారాయణల నుండి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : ఇక్కడ ఎవరి కాలు గుణమో, వేలు గుణమో కాదు. అందరి కాలు గుణం మంచిదే, అందరి వేలు గుణం మంచిదే. దురదృష్టం ఏమంటే గోదావరి, కృష్ణా నదీ జలాల విషయంలో ఈరోజు ఏ ప్రభుత్వమున్నా బాధ్యత వహించాలి. ఇంత కరువని చెప్పినటువంటి ఈరోజుకు కూడా జూన్ మాసం నుండి నవంబర్ మాసం చివరి వరకు ఎక్కడైతే గోదావరి కలిసేటువంటి ప్రాణహిత-ఇంద్రావతి నదులున్నాయో అక్కడి నుండి ఇంత కరువు కాలంలో కూడా 1450టిఎంసిల నీరు సముద్రంలోకి వెళ్లాయి. ఈరోజు కాలు గుణం, వేలు గుణం కాదు. 1450టిఎంసిల నీటిని తెలంగాణ గడ్డకు తీసుకువచ్చే ప్రయత్నం గనుక చేసి ఉండి ఉంటే ఇట్లాంటి కరువు

ఎదుర్కోడానికి మనకు ధైర్యం ఉండేది. వాస్తవంగా కరువు ఉండేదే కాదు.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తలపెట్టినటువంటి కాళేశ్వరం లిఫ్టు ఇరిగేషన్‌తో ఉత్తర తెలంగాణలో రెండు పంటలు మరియు పాలమూరు లిఫ్టు ఇరిగేషన్‌తోని దక్షిణ తెలంగాణతోని రెండు పంటలు పండించుకోవచ్చు. కృష్ణా, గోదావరి నీళ్ల విషయంలో ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చేసినటువంటి ప్రణాళికను ఆరోజు చేసి ఉండి ఉంటే ఇక్కడ కరువు ఉండేదే కాదు. ఇక్కడ కాలు లేదు. వేలు లేదు.

(డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ భాను ప్రసాద రావు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ నుండి అంతరాయం)

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : తెలుగుదేశం గురించి కూడా చెప్పద్దా, ఇదేం అన్యాయం అయిపోయారయ్యా....... టిఆర్ఎస్ పోయి తెలుగుదేశం అయిపోయిందా ఏమిటి ఇది. అధ్యక్షా, మంత్రి గారు ఎప్పుడు మాట్లాడుతానంటే అప్పుడు ఇస్తున్నారు.

(డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ భాను ప్రసాద రావు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: దయచేసి కూర్చోండి, దయచేసి కూర్చోండి

శ్రీ కె.యాదవ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ( గౌరవ సభ్యురాలు శ్రీమతి ఆకుల లలిత గారిని ఉద్దేశించి) తెలంగాణ వచ్చిన తరువాత నేచర్ కూడా సహకరించలేదని అంటున్నారు. సహకరించలేదని మళ్లీపోయి ఆంధ్రలోకి పెళ్లి కలుద్దామా? మీ పార్టీ స్టాండు ఏమిటని నేను అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: గౌరవమంత్రి గారు సమాధానం చెబుతారు. దయచేసి సభ్యు లందరు కూర్చోండి

(డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ భాను ప్రసాద రావు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్,శ్రీ బలసాని లక్ష్మీనారాయణ మరియు తదితర సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(స్థానిక సంస్థలు, నల్గొండ) : అధ్యక్షా, మీరు అనుమతి ఇచ్చిన తరువాత ఎల్ఓపి గారు మాట్లాడుతున్నారు. గౌరవ మంత్రి గారు మాట్లాడినప్పుడు ఎప్పుడైనా మేము వింటున్నాము. మీ అనుమతితో ఎల్ఓపి గారు మాట్లాడుతుంటే మధ్యలో సభ్యులు లేచి అడ్డుపడడమంటే .......

(డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ భాను ప్రసాద రావు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, శ్రీ బలసాని లక్ష్మీనారాయణ మరియు తదితర సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: మీరు కూర్చోండి, మీరు కూర్చోండి. చర్చ కొనసాగనివ్వండి చర్చ కొనసాగనివ్వండి.

1.20 మ. శ్రీమతి ఆకుల లలిత : అకాల వర్షాలు పడటం వల్ల, పంటలు నష్టపోయిన రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని మీ ద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ప్రాజెక్టుల నిర్మాణం గతంలో మేము చేశాం.

(అంతరాయం)

అది మీరు ఇప్పుడు పూర్తి చేయండి. రీ-డిజైనింగ్, రీ-ఇంజనీరింగ్ అంటున్నారు, మేము మొదలు పెట్టిన మాట నిజమే, కాని పూర్తి కాలేదు, ఇప్పుడు మీరు మొదలు పెట్టండి. అంత ఎందుకు వస్తుంది బడ్జెట్. మన మీద భారమెందుకు పడుతుందని నేను మీకు తెలియజేస్తున్నాను. హరితహారం చాలా చక్కటి కార్యక్రమం. కానీ వర్షాలు లేకపోవడం వలన చెట్లు ఎండిపోతున్నాయి, దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. చాలా కరవు పరిస్థితి ఉంది కాబట్టి, వారి గ్రామాల నుండి వేరే గ్రామాలకు వలసపోయి, కూలీపని చేసుకుంటు జీవనాధారం గడుపుతున్నారు. ఇప్పుడు కొన్ని జిల్లాలు declare చేసి, కొన్ని జిల్లాలు declare చేయలేదు. తప్పకుండా అలాంటి పరిస్థితి రాకుండా రైతాంగానికి భారం పడకుండా, ఇప్పటికే చాలా బాధతో ఉన్నారు కాబట్టి ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో కేంద్రప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని విడుదల చేయలేదు. ఇప్పుడు విడుదల చేసి వారిని ఆదుకోవాలని నేను కోరుతున్నాను.

ఇవ్వాళ గ్రామాలలో నీటి వసతి లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఉన్నటువంటి నీటి సమస్యను పరిష్కారించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా విత్తనాలు కానీవ్వండి, అలాగే మా కామారెడ్డి లో నల్లబెల్లం తయారీ విషయంలో, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో తొందరగా పనులు మొదలు పెడితే బాగుంటుందని, అక్కడున్న వారికి జీవనోపాధి కల్పించినవారమవుతామని తెలియజేస్తున్నాను.

వర్షాలు లేక పోవడం వల్ల ఎక్కువగా కష్టాలు పడుతోంది రైతులే, ఎందుకంటే నేను రైతు కుటుంబంలో పుట్టాను కాబట్టి నాకు తెలుసు. రైతుల ఆవేదన ఎలా ఉంటుందో చిన్నప్పటి నుండి నేను చూశాను. కాబట్టి అందరు ఒకసారి ఆలోచన చేయండి. రైతుల ఆత్మహత్యలను గుర్తించి వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? ఇస్తే ఏ ఏ జిల్లాకు ఎంత ఇచ్చారు? ఎంతమందికిచ్చారని నేను మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మేము మొన్న జిల్లాపరిషత్ మీటింగ్‌లో మంత్రిగారిని అడగడం జరిగింది. అలాగే కరువును దృష్టిలో పెట్టుకొని ఉచిత కరెంటులాగా, ఉచిత బియ్యం తమిళనాడులో ఇస్తున్నారు కాబట్టి, ఇక్కడ కూడా ఇవ్వాలని నేను కోరుతున్నాను. మా నిజామబాద్ జిల్లా వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లా. మా సొంత మండలం మాటూరు మండలమే ఉంది. అక్కడ కూరగాయలు బాగా పండిస్తారు. కాబట్టి కూరగాయలను కోల్డ్ స్టోరేజిలో పెట్టి నిలువ ఉంచుకోవడానికి, గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ : అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల మీద లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశమిచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం అనుకోని వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. కేవలం 3 జిల్లాలలో మాత్రమే సాధారణ వర్షాలు పడ్డాయి. అలాగే 7 జిల్లాలలో సాధారణ వర్షాలకంటే తక్కువ పడటం వల్ల చాలా తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడింది. గతంలో కంటే ఇప్పుడున్న ప్రభుత్వం చాలా చురుకుగా వ్యవహరించి, సెప్టెంబరు లోపల వర్షపాతాన్ని గమనించి, 3 జిల్లాలలోని 231 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. గత ప్రభుత్వాల హయంలో త్రాగునీటి విషయంలో కరువు సంబంవించినప్పుడు జిల్లాకు రూ.2కోట్లు కూడ ఇవ్వలేదు. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోయిన సంవత్సరమే మా నిజామాబాద్‌కు త్రాగు నీటి కొరకు రూ.19కోట్లు ఇవ్వడం జరిగింది. దాదాపు ఈ సంవత్సరం రూ.35,000కోట్లు ప్రతిపాదన కూడా ప్రభుత్వం తీసుకొని మా జిల్లాకు కొంత వరకు రిలీఫ్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికే రాష్ట్రంలోని 7 జిల్లాలలో రూ.55కోట్లు గ్రామీణ ప్రాంతాలకు, రూ.36కోట్ల పైచిలుకు పట్టణ ప్రాంతాలకు కూడా రిలీజ్ చేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా వ్యవసాయం మీద ఆధారపడినటువంటి రైతులు, ఇతర వర్గాలకు పని దినాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో, గతంలో 100 రోజులు ఉంటే, ఇప్పుడు 50 రోజులు కలిపి, మొత్తం 150 రోజులు ఉపాధి హామీ పథకం క్రింద పనిదినాలు కల్పించాలని మన ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఆలోచన చేసింది. మొన్ననే తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో నేషనల్ లెవల్‌లో ఉపాధి హామీ క్రింద అవార్డు వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాపరిషత్ సమావేశంలో కరవు పరిస్థితి గురించి చర్చించుకోవడం జరిగింది. అలాగే మన ప్రభుత్వం ప్రతి గ్రామంలో నీటి తొట్టెలు నిర్మాణం చేసి, పాడి పశువులకు దాణ, త్రాగడానికి నీళ్లిచ్చే కార్యక్రమం కూడా చేపట్టింది. అదేవిధంగా 2015 సంవత్సరం ఖరీఫ్‌లో 7 జిల్లాలలో పంటలు నష్టపోయిన రైతాంగానికి మొన్ననే ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి సర్వే చేసి సరైన రిపోర్ట్ ఇచ్చి, ఈ సర్వే రిపోర్ట్‌లు ప్రభుత్వానికి పంపేటట్లు తగిన చర్యలు తీసుకుంటుంది. ఇవ్వాళ గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పనులైన కాలువలు త్రవ్వడం, మురికి కాలువలు త్రవ్వడం, భూమి పెరుగుదల, చెట్లపెంపకానికి సంబంధించి ఈ పథకం ద్వారా ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

ఈ రోజు గతంలో ఒక సైకిల్‌మోటార్‌కి ప్రమాదం జరిగినప్పుడు, దానిమీద కూర్చున్న వ్యక్తికి గానీ, సైకిల్ మోటార్‌కి గానీ నష్టం జరిగినప్పుడు, ఏ విధంగా అయితే

బీమా ఇస్తున్నామో, అదేవిధంగా రైతులు పంటలు నష్టపోయినప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా మన ప్రభుత్వం భీమా పథకాన్ని గతంలో కౌన్సిల్లో , అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు పంపడం జరిగింది. మొన్ననే కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని ప్రకటించింది కానీ, దానిద్వారా కొంత వరకు లాభం జరిగిన, పూర్తి స్థాయిలో మన రైతాంగానికి లాభం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వ్యవసాయ శాఖామాత్యులు గతంలో ఎస్సీ, ఎస్టీలకు 80-88 శాతం సబ్సిడీ ఉంటే, 100శాతం సబ్సిడీ ఈ రోజు డ్రిప్స్, స్ప్రింక్లర్లు, గ్రీన్ హౌసెస్, పాలీ హౌసెస్ విషయంలో మన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఇతర వర్గాలైన సన్నకారు, చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తుంది. అదేవిధంగా ఓసిలైన రైతాంగానికి 80శాతం సబ్సిడీ ఇస్తుంది. ఇంతకుముందు సోదరులు చెప్పినట్లు, చాలా రాజకీయ పార్టీలు మీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టులు పంపడం లేదు కాబట్టి, నిధులు రావడం లేదని అనడం జరిగింది. అందుకు మన ప్రభుత్వం రూ.364కోట్లు మంజూరు చేయాలని, సూచనలు ఇస్తే, కేవలం రూ.791కోట్లు మాత్రమే విడుదల చేస్తున్నామని చెప్పారు. దాంట్లో ఇప్పుడు చూస్తే రూ.56కోట్ల 30లక్షలు మాత్రమే మన ప్రభుత్వానికి అందింది. దీనికి శాశ్వత ప్రతిపాదిన కావాలి.

మా సోదరులు కర్నె ప్రభాకర్‌గారు మాట్లాడారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు ఏమి జాగ్రత్తలు తీసుకోలేదు. మన ముఖ్యమంత్రిగారు రాబోయే రోజుల్లో 1450 టిఎంసిల వాటర్ గోదావరి, కృష్ణా వాటర్ ద్వారా మళ్లించే కార్యక్రమం జరుగుతుంది. చేవెళ్లలో ఉన్నటువంటి ప్రాణహిత గానీ, ఇంద్రావతి గానీ నీటిని మనకు మళ్లించుకుంటే కరువులో ఉన్నటువంటి రైతాంగానికి కూడా పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఈ కరవులు సంభవించడానికి ముఖ్య కారణం అడవులు లేకపోవడం. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో సాధారణ వర్షాలు పడ్డాయంటే, దానికి కారణం అక్కడ అడవులు ఉండటం. పోయిన సంవత్సరం మన ముఖ్యమంత్రిగారు ముందు జాగ్రత్తతో హరితహారం క్రింద లక్షకోట్ల చెట్లు పెంచాలనే దృక్పథంతో ముందుకు వెళ్లినప్పటికి, వర్షాలు లేకపోవడం వల్ల చెట్లను నాటుకో లేకపోయాం. ఈ సంవత్సరమన్నా అందరం కలిసి, మన ప్రభుత్వ లక్ష్యమేదైతే ఉందో, దాంట్లో అందరం పాల్గొని వచ్చే ఖరీఫ్‌లో వర్షాలు పడాలని కోరుకుందాం.

అదే విధంగా వర్షాలు పడినప్పుడు 200కోట్ల మొక్కల్ని మనం నాటడం వల్ల, రాబోయే రోజులలో అడవులు పెరుగుతాయి. అడవులు పెరిగితే వర్షాలు బాగా పడతాయని ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా అడవులలో ఉన్న గ్రామాలకు వెళ్లినప్పుడు, అక్కడ రోడ్ల పక్కన దాదాపు 20 నెమళ్ల దాకా తిరుగుతున్నాయి. పులులు ఇతర జంతువులు కూడా గ్రామాలకొస్తున్నాయంటే కారణం వర్షాలు లేకపోవడం వల్ల, త్రాగడానికి నీళ్లకోసం గ్రామాలకు వస్తున్నాయి. ఇవ్వాళ అటవీ శాఖ తగిన చర్యలు తీసుకొని అడవులలో గుంటలు త్రవ్వి, నీటిని నిల్వ చేసుకోవాలని ప్రభుత్వం తగు సూచనలిచ్చింది. మనమందరం కరువును ఎదుర్కోవల్సిన అవసరముంది.

రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి, ప్రజానికానికి, త్రాగునీటికి, సాగునీటికి కార్యక్రమాలు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను. రామ చంద్రరావుగారు ఇక్కడే ఉన్నారు రూ.3,064కోట్లు ఏదైతే ఉన్నదో తప్పకుండా విడుదల చేయించాలని, అలాగే కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి బండారు దత్తాత్రేయగారు, అలాగే పార్లమెంటులో ఉన్న సభ్యులు కూడా ఒత్తిడి చేసి రూ.3,064కోట్లు రిలీజ్ చేయించి మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి అందే విధంగా తగిన తోడ్పాటు అందించాలని, ఈ సందర్భంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవుతీసుకుంటున్నాను. జై తెలంగాణ.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow, the 22nd March, 2016 at 10.00 A.M.

(Then the House is adjourned at 1.37 P.M. to meet again at 10 A.M. on Tuesday, 22nd March, 2016)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**